అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక: డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:
93962 18955

సంపుటి : 17 సంచిక : 239 | 09-10-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

●విచారణ తిరిగి నేటికి వాయిదా వేసిన కోర్టు
●సమగ్ర కులగణన..బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం వాదనలు
●జీవోను కొట్టేయాలని పటిషనర్ తరపు లాయర్ వాదన
●తిరస్కరించిన ధర్మాసనం...
●ట్రిపుల్ టెస్ట్ విధానంపై ప్రశ్న
●గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లు..
●అసెంబ్లీ తీర్మానాలపై ఆరా

2 లో..

## బిసి రిజర్వేషన్లపై

# హైకోర్టులో వాదనలు

బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్తానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది.




## కాంగ్రెస్‌లో సమిసిన

# పంచాయితీ

●పిసిసి చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ
●అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం
●కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన



తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దు బాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు.

వార్త 2లో

## గ్రూప్-1 అభ్యర్థులకు

# అండగా ఉంటాం



●ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు
●2లక్షల ఉద్యోగాల హామిని నెరవేర్చండి
●గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష

వివరాలు 2లో..

గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందో ళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవ కతవకలు జరుగు తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు.

2 లో..



# రెండు దగ్గు మందులపై నిషేధం

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

రెండు దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆర్టీసిని విధ్వసం చేసిన


# వారి మొసలి కన్నీరు

ఛలో బస్ భవన్ పేరుతో రాజకీయ కుట్రలు
బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ చేపట్టబోతున్న ఛలో బస్ భవన్ కార్యక్రమంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఛలో బస్ భవన్ చేపట్టేవారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఛలో బస్ భవన్‌తో అనవసరమైన రాజకీయ కుట్రకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులపై కేసులు పెట్టిన వాళ్లు ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే మాజీ సీఎం కేసీఆర్ కనీసం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం గాంధీ భవన్‌లో మాట్లాడారు.. ఆర్టీసీపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సంరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు.



పూర్తి 2లో

# స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ

జోహో మెయిల్‌కు మారిన కేంద్ర మంత్రులు
ఈ జాబితాలో తాజాగా చేరిన అమిత్ షా

## జాతీయ భద్రతలో

# రాజీపడ్డ కాంగ్రెస్

●ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు
●ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు
●తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ

పూర్తి 2లో

2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు.





# జూబ్లీహిల్ ఎన్నికల్లె కలసికట్టుగా కృషి

పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం
ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి
పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం

6

## ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రభాకర్ రావుకు బిగుస్తున్న ఉచ్చు

ఫోన్ ట్యాపింగ్ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలన్న తెలంగాణ సర్కార్
ఫోరెన్సిక్ నివేదిక కోర్టుకు అందజేత

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఫోరెన్సిక్ నివేదికలో కీలకమైన ఆధారాలు లభించాయని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావుకు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నుంచి అందిన నివేదికలో, డిజిటల్ ఫోరెన్సిక్ ప్లాట్‌ఫామ్ ద్వారా అత్యంత ముఖ్యమైన ఆధారాలు సేకరించినట్లు ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆధారాలు కేసు దర్యాప్తులో కీలకం కానున్నాయని ఆయన పేర్కొన్నారు.

# రెండు దగ్గు మందులపై నిషేధం

## ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

: రెండు దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్‌ను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది. ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించారు. వీటిని గుజరాత్‌కు చెందిన ఫార్మా కంపెనీల ఔషధాలుగా పేర్కొన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 'కోల్డ్‌రిఫ్' అనే దగ్గు మందు వాడడం వల్ల పలువురు చిన్నారులు మృత్యువాత పడ్డట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 'కోల్డ్ రిఫ్'ను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ఔషధ నియంత్రణ విభాగం డీసీఏ ప్రకటించింది. చిన్నారులలో తీవ్రమైన రోగాల్ని, మరణాలను కలిగిస్తున్న ప్రమాదకర దగ్గు మందులను రాష్ట్ర ప్రభుత్వం నిషేధిస్తూ చర్య తీసుకుంది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్ అనే రెండు సిరప్‌లను విక్రయించరాదు అని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పిల్లల భద్రతను ముఖ్యంగా పరిగణించి తీసుకోవడం విశేషం. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కోల్డ్‌రిఫ్ సిరప్ కారణంగా 16 చిన్నారుల మరణాలు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఎడపెడా పిల్లలకు దగ్గు, జలుబు సిరప్‌లు ఇవ్వకూడదని అధికారిక సూచనలు కూడా జారీ అయ్యాయి. కాంచీపురంలో తయారు చేసిన కోల్డ్‌రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తనిఖీలు నిర్వహించింది. ఈ సిరప్‌ను తక్షణం తెలంగాణలో విక్రయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని అన్ని హాస్పిటళ్లు, ఫార్మసీలు ఈ నిషేధాన్ని వెంటనే అమలు చేయాల్సినట్లు సూచించబడింది.

# గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

## ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు

## 2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి

## గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

# బిసి రిజర్వేషన్లపై ఇంప్లీడ్ పిటిషన్

## కూనంనేని, ఆర్ కృష్ణయ్య, ఇందిరా శోభన్‌ల దాఖలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రిజర్వేషన్ల పెంపు జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. అన్ని పిటిషన్లను కలిపి ఒకేసారి విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ఇదే విషయమై సుప్రీంకోర్టులో కేసు వివరాలను సీజే అడిగి తెలుసుకున్నారు. రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టులో తేల్చుకోవాలని సుప్రీంకోర్టు పిటిషన్లను డిస్మిస్ చేసిందని ఏజీ గుర్తుచేశారు. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ను సవాలు చేస్తూ బి. మాధవరెడ్డి, సముద్రాల రమేశ్‌లు పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. మంగళవారం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు ఈ పిటిషన్‌లు వేశారు.

# మా ఓపికను పరీక్షించవద్దు

## పిటిషన్లపై హైకోర్టు అసహనం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పిటిషనర్లను ఉద్దేశించి తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇదే చివరి విచారణ కాదని.. అన్ని అంశాలనూ ప్రస్తావించొద్దని సూచించింది. తమ ఓపికను పరీక్షించకండంటూ పిటిషనర్లను ఉద్దేశించి సున్నితంగా హెచ్చరించింది. గంటలకొద్దీ ఒకే అంశం ప్రస్తావించి, తమ సమయాన్ని వృథా చేయొద్దని చెప్పింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపు లాయర్ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించాయని చెప్పారు. జీఓ పై స్టే ఇవ్వాలని కోరడం సరైంది కాదని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. పిటిషనర్ లాయర్లు ఇన్నిగంటలు వాదనలు వినిపిస్తే.. మాకు అవకాశం వస్తుందా.. అంటూ ప్రశ్నించారు. కులగణన లెక్కలు ఫోర్జరీ అనుకుంటున్నారా.. వాస్తవాలు తెలియకుండా పిటిషనర్లు ఎలా మాట్లాడుతారని అన్నారు. లంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టులో బుధవారం కీలక విచారణ సాగింది. బీసీల్లో వర్గాల వారీగా రిజర్వేషన్ల కేటాయింపు జరగలేదని పలు పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో, విచారణ వాడివేడిగా కొనసాగింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున లాయర్ సుదర్శన్ వాదనలు వినిపించారు. అయితే, నిరంతరం అదే అంశాలను పునరావృతం చేస్తూ కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని హైకోర్టు హెచ్చరించింది. ఇది చివరి విచారణ కాదు. అన్ని అంశాలను ఒకేసారి ప్రస్తావించవద్దు. మా ఓపికను పరీక్షించకండని కోర్టు స్పష్టం చేసింది.

# కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

## పిసిసి చీఫ్ నివాసంలో

## ఇరు మంత్రుల భేటీ

## అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం

## కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దు బాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళు తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడింద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. జెండా మోసిన తనకు మంత్రిగా అవకాశం ఇచ్చారని... పార్టీ లైన్ దాటే వ్యక్తిని కానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నేను ఆ మాట అనకపోయినా క్షమాపణలు చెబుతున్నా. పత్రికా కథనాలతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే ఆయనకు క్షమాపణలు చెబుతున్నా. మంత్రి అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదు. కాంగ్రెస్ నేతలమంతా సామాజిక న్యాయం కోసం పని చేస్తాం అని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్.. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నట్లుగా వ్యాఖ్యలు సోషల్‌మీడియా లో రావడం.. వాటిపై లక్ష్మణ్‌కుమార్ ఓ వీడియో విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. తనపై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారని, మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని అందులో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఈ ఇద్దరు మంత్రుల మధ్య ఉన్న విభేదాలు.. ఇప్పుడు బహిర్గతమయ్యాయన్న చర్చ జరిగింది. తాజాగా బుధవారం మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్య నేతల చొరవతో పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య వివాదం ముగిసింది. దీంతో పార్టీలో ఐక్యతను రక్షించేందుకు సంకేతం ఇచ్చారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అడ్లూరి లక్ష్మణ్ ఇబ్బంది పడ్డారు. అందుకే భేషరతుగా క్షమాపణ చెప్పడం జరిగింది. అన్ని విషయాలు కుటుంబ సంబంధ సమస్యలుగా మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ఈ సమస్యను ఇంతటితో ముగించాలనే కోరుతున్నాను అని స్పష్టం చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పని చేయాలని కోరుకుంటున్నాం అని చెప్పారు.

# బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు

## విచారణ తిరిగి నేటికి వాయిదా వేసిన కోర్టు

## సమగ్ర కులగణన..బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం వాదనలు

## జీవోను కొట్టేయాలని పటిషనర్ తరపు లాయర్ వాదన

## తిరస్కరించిన ధర్మాసనం...ట్రిపుల్ టెస్ట్ విధానంపై ప్రశ్న

## గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లు.. అసెంబ్లీ తీర్మానాలపై ఆరా

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది. వాదనలు విన్న ధర్మాసనం బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. తిరిగి నేటి మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిపై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల చేస్తూ సముద్రాల రమేశ్, బు÷-టటెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలాఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం..2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరపు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జనాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరపు లాయర్ ప్రస్తావించారు. బిసి రిజర్వేషన్ల ఆవశ్యకతను ప్రభుత్వం తరపున సీనియర్ లాయర్ అభిషేక్ సింగ్ మన్వి వాదించారు. ఈ క్రమంలో విచారణ అనంతరం నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నేతలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతానికి మించరాదన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని చెప్పారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ల సీలింగ్ వర్తించదన్నారు. 42శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదు. బీసీ కుల గణన చేశారు.. కానీ బహిర్గతం చేయలేదు. బీసీ కులగణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు మాత్రం 2011 జనాభా ఆధారమని చెబుతున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. రాజకీయాలకు అతీతంగా మద్దతు లభించింది. జీవో నంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్రజాసంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. బీసీ ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచొచ్చు. శాసనవ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసనవ్యవస్థదే నిర్ణయం. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారు. నెలలపాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదు. బిల్లును ఆమోదించడం లేదు, తిరస్కరించడం లేదు, తిప్పిపంపడం లేదు. తమిళనాడులో ఒక బిల్లు ఏళ్లతరబడి గవర్నర్ వద్దే ఉంది. ప్రజల ద్వారా ఎన్నికైన సభలు చేసే చట్టాలను ఆమోదించకపోతే ఎలా? ఆర్టికల్ 200ను గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారు. వారు నిర్ణయం తీసుకోకపోవడంతో వ్యవస్థ స్తంభించిపోతోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. వారి చర్యల వల్ల ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోతున్నాయి. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఎన్నికల ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులున్నాయని అభిషేక్ సింగ్ వాదించారు. ఈ సమయంలో స్టే ఇవ్వడం కూడా సరికాదు. సమగ్ర అధ్యయనం తర్వాతే బీసీ బిల్లు చేశారు, జీవో తెచ్చారు. పూర్తి వాదనలు విన్న తర్వాతే జీవో నెంబరు 9పై నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయి వాదనలు సమర్పిస్తాం అని సింఘ్వీ కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు గురువారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది.

# స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ

## జోహో మెయిల్‌కు మారిన కేంద్ర మంత్రులు

## ఈ జాబితాలో తాజాగా చేరిన అమిత్ షా

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో కేంద్రమంత్రులు సిద్ధం అవుతున్నారు. స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా 'జోహో' ప్లాట్‌ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్‌లోకి మారిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. హలో.. నేను జోహో మెయిల్‌కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. నా కొత్త మెయిల్ అడ్రస్ గురించి అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు. ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్‌కే పంపాలని చెప్పారు. భారత్‌పై అమెరికా సుంకాల మోత, జీఎస్టీ సంస్కరణల వేళ ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న వేళ.. కొన్ని సవాళ్లు తప్పవు. అటువంటి సమయాల్లో 'ఆత్మనిర్భర్' స్ఫూర్తిని కొనసాగించాలి. ఈ నేపథ్యంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించండి అని ఎన్డీయే ఎంపీలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే మంత్రులు జోహో సేవలను వినియోగిస్తున్నారు. జీమెయిల్, మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్‌కు పోటీగా జోహో మెయిల్ ను తీసుకువచ్చారు. ఇప్పుడు ఈమెయిల్‌లోకి అమిత్ షా మారగా.. మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ బదులు జోహోతోనే కేబినెట్ ప్రెజెంటేషన్ తయారు చేసినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. జోహో రూపొందిన మెసేజింగ్ యాప్ 'అరట్టై'ని వాడాలంటూ ధర్మేంద్ర ప్రదాన్ ఇంతకుముందు పిలుపునిచ్చారు. ప్రస్తుతం అరట్టైకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ యాప్‌ను విపరీతంగా డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. యూజర్ల ప్రైవసీ కోసం త్వరలోనే 'అరట్టై'లోనూ ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని జోహో సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు తాజాగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందులో సమాచార గోప్యతపై పెద్దఎత్తున చర్చ జరుగుతోన్న సమయంలో ఈ స్పందన వచ్చింది.

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

## ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు

## ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు

## తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ

ముంబై, అక్షరకలం ప్రతినిధి

2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు. ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు.

# అమెరికా వెళ్లేందుకు జంకు

## ట్రంప్ చర్యలతో చాలామంది వెనకడుగు

## తగ్గిన విద్యార్థి వీసాలా జారీ

**వాషింగ్టన్,**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విద్యార్థి వీసాలపై విధించిన కఠిన ఆంక్షలతో.. వీసాల తగ్గుదలలో భారతీయ విద్యార్థులే అగ్రస్థానంలో ఉన్నట్లు నివేదిక తెలిపింది. బెదిరింపు విధానాలు, ఆంక్షల మధ్య అమెరికా వెళ్లేందుకు భారీతీయ విద్యార్థులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో ఈయేడు అమెరికా వెళ్లాలనుకున్న వారు తగ్గారు. ఆగస్టులో అమెరికా సుమారు ఐదోవంతు తక్కువ విద్యార్థి వీసాలు జారీ చేసిందని, దీంతో భారతీయ విద్యార్థుల సంఖ్య పడిపోయిందని ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేన్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. అమెరికా యూనివర్శిటీల్లో విద్యాసంవత్సర ప్రారంభ నెల అయిన ఆగస్టులో 3,13,138 విద్యార్థి వీసాలను జారీ చేసింది. ఇది 2024 ఆగస్టుతో పోలిస్తే 19.1శాతం తగ్గినట్లు వెల్లడించింది. గతేడాది అమెరికాకు వెళ్లిన విద్యార్థుల్లో భారతీయ విద్యార్థులు అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. గతేడాది కన్నా 44.5శాతం తక్కువ విద్యార్థి వీసాలు జారీ అయ్యాయి. అదే సమయంలో చైనా విద్యార్థులకు 84,647 వీసాలను జారీ చేసింది. ఇది భారతీయ విద్యార్థులకు జారీ చేసిన వీసా సంఖ్య కన్నా రెట్టింపు కంటే ఎక్కుగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. అయితే ఈనివేదిక అమెరికాలో విధ్యనభ్యసిస్తున్న మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను ప్రతిబింబించదు. వీరిలో చాలా మది గతంలో జారీ చేసిన వీసాలపైనే నివసిస్తున్నారు. తాజా గణాంకాలు అనేక ముస్లిం దేశాల నుండి విద్యార్థి వీసాలలో గణనీయ మైన తగ్గుదల నమోదైనట్లు నివేదిక తెలిపింది. ఇరాన్ నుండి ప్రవేశాలు 86శాతం తగ్గాయి. అమెరికా అధ్యక్షునిగా రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ట్రంప్ శరణార్థులు, వీసాల జారీపై ఆంక్షలు విధించారు. జూన్‌లో విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో విద్యార్థి వీసాల ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించాలని రాయబార కార్యాలయాలకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఐటి నిపుణుల కోసం జారీ చేసే హెచ్1బి వీసాల రుసుమును కూడా ట్రంప్ భారీగా పెంచారు. ఈ క్రమంలో అమెఇరాకా అంత సులువు కాదన్న భావనలో భారతీయ విద్యార్థులు ఉన్నారు.

# భారత్ నిర్ణయాలను శాసించలేం

## ఎవరితో సంబంధాలు కొనసాగించాలన్నది వారి ఇష్టం

## రష్యా చమురు కొనుగోళ్లే భారత్ ఆర్థకి వృద్ధికి కారణం కాదు

## ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ వెల్లడి



**న్యూయార్క్**

అమెరికా అధ్యక్షుడికి మెల్లగా సొంత వర్గం నుంచే వ్యతిరేకత వస్తోంది. ఆయన చర్యలు కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో యాదార్థాలన ముక్కుసూటిగా చెప్పేస్తున్నారు. ప్రధానంగా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలుపై ట్రంప్ తీరును తప్పుపడుతున్నారు. భారత్ సార్వభౌమత్వ దేశమని ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ అన్నారు. ఆ దేశం సొంత నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. ఇతర దేశాలు ఎవరితో సంబంధాలు కొనసాగించాలి.. ఎవరితో కొనసాగించ కూడదు అనేది మేం చెప్పాలనుకోవడం లేదు. ఈ విషయంలో మేం ఎవర్నీ శాసించడం లేదు అని గ్రీర్ తెలిపారు. రష్యా నుంచి కొనుగోలు చేసే చమురే భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం కాదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ అన్నారు. అయినా ఇప్పటికే భారత్ తన చమురు కొనుగోళ్లను మాస్కో నుంచి మళ్లిస్తోందని తెలిపారు. న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనామిక్ క్లబ్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాతో భారత్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయి. కానీ, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో మాస్కో నుంచి చమురును కొనుగోలు చేయలేదు. డిస్కౌంట్ ధరల కారణంగా గత రెండు, మూడేళ్ల నుంచి రష్యా చమురును ఎక్కువగా కొంటోంది. ఇది కేవలం వినియోగం కోసం మాత్రమే కాదు.. ఆ చమురును శుద్ధి చేసి రీసేల్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు కొనుగోళ్లు ఒక్కటే బలమైన ఆధారం కాదని అర్థమవుతోంది. అందుకే వారు ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయాలని సూచిస్తున్నాం. దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ఇప్పటికే వారు ఈ విషయంలో వైవిధ్యభరిత చర్యలు ప్రారంభించడం మేం చూస్తున్నాం అని గ్రీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు 40 బిలియన్ డాలర్లకు పైగా మిగులు ఉంటోంది. మేం వారికి విక్రయించే దానికంటే.. భారత్ మాకు అమ్మేవే ఎక్కువ. అయితే, రష్యా చమురును కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌పై యుద్ధానికి పుతిన్‌కు న్యూఢిల్లీ వనరులను అందించినట్లవుతోంది. మాస్కోపై ఒత్తిడి తెచ్చేందుకే భారత్‌పై ఈ స్థాయిలో సుంకాలు విధించాల్సి వచ్చింది. అయితే, టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ఆ దేశం గొప్ప డీల్ చేసుకుంటోందని గ్రీర్ వెల్లడించారు. దీనిని బట్టి మెల్లగా వాస్తవాలను ట్రంప్ బృందం గుర్తిస్తోందని తెలుస్తోంది.

# భారత్‌తో యుద్ధ ప్రమాదం తొలగిపోలేదు

## అలాంటిది వస్తే ఈసారి మాదే పైచేయి

## పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



**లాహోర్,**

ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. పాక్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయలేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. 'భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అంతేగాక, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సైనికులను ఆదేశించారు. పూర్తి సన్నద్ధంగా ఉండండి. దేవుడు వాంఛిస్తే ఆ అవకాశం త్వరలోనే మనకు వస్తుంది అని భారత జవాన్లకు ఆయన పిలుపునిచ్చారు.

# బంగారం ధరల దూకుడు

## రోజురోజుకు సరికొత్త రికార్డు

## తాజాగా రూ.1.25 లక్షలకు చేరిక



**హైదరాబాద్,**

ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర రోజుకో సరికొత్త రికార్డును నమోదు చేస్తోంది. మొన్నటి వరకు 10 గ్రాముల ధర రూ.లక్ష దాటితేనే ఔరా అనుకున్న వాళ్లంతా.. తాజాగా రూ.1.25 లక్షలకు చేరుకోవడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగానూ పుత్తడి ఔన్సు తొలిసారి 4వేల డాలర్ల మార్కును దాటింది. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై నెలకొన్న అనిశ్చితులు పసిడికి తాజాగా డిమాండ్ పెంచుతున్నాయి. బంగారం ధర బుధవారం మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూ పోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,780 వద్ద కొనసాగు తోంది. 22 క్యారెట్ల పసిడి రూ.1,12,900 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.56 లక్షలు దాటింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 48.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకులు కొనుగోళ్ల కారణంగా సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే పుత్తడి వైపు పెట్టుబడులు మళ్లడమే దీనికి కారణం. దాదాపు రెండేళ్లక్రితం ఔన్సు బంగారం ధర 2 వేల డాలర్ల దిగువనే ఉండేది. అలాంటిది ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే దాదాపు 50 శాతం మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలతో పసిడి కొనుగోళ్లకు ప్రజలు వెనకడుగు వేస్తున్నారు. పండగ సీజన్‌లో వ్యాపారాలు తగ్గడంతో ఆభరణ వ్యాపారులు సైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# కాలిఫోర్నియాలో దీపవాళి సెలవు

## ప్రకటన చేసిన గవర్నర్

**శానిఫ్రాన్సిస్కో,**

భారత్‌లో జరిగే అతిముఖ్యమైన పండగల్లో దీపావళికి ప్రత్యేకత ఉంది. దీపావళి మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ప్రాచుర్యం పొందింది. అగ్రరాజ్యం అమెరికాలోనూ దీన్ని ఘనంగా నిర్వహిస్తారు. తాజాగా కాలిఫోర్నియా ఈ పండగను అధికారిక సెలవు రోజుగా ప్రకటించింది. కాలిఫోర్నియా గవర్నర్ న్యూసమ్ ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పండగను అమెరికాలో సెలవు రోజుగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ గతంలో ఆ దేశ కాంగ్రెస్‌లో ఓ బిల్లు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దాన్ని కాలిఫోర్నియా స్టేట్ అసెంబ్లీ ఆమోదించింది. అసెంబ్లీ సభ్యుడు ఆష్ కల్రా ప్రవేశపెట్టిన బిల్లుపై తాను సంతకం చేశానని న్యూసమ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై గతంలో కల్రా మాట్లాడుతూ.. 'కాలిఫోర్నియాలో అత్యధికంగా భారతీయ అమెరికన్లు ఉన్నారు. ఈ పండుగ రోజును అధికారికంగా సెలవుగా ప్రకటిస్తే అది లక్షలాది మంది కాలిఫోర్నియా ప్రజల్లో సంతోషాలు నింపుతుంది. సద్భావన, శాంతి, ఉమ్మడి భావన అనే సందేశాలతో సమాజాన్ని ఈ పండగ ఒకచోట చేర్చుతుంది' అని ఆయన పేర్కొన్నారు. కాగా.. పెన్సిల్వేనియా, న్యూయార్క్‌లు ఇప్పటికే దీపావళికి అధికారికంగా ఇలాంటి గుర్తింపును ఇచ్చాయి. తాజాగా భారతీయ పర్వదినానికి ఈ రకమైన గుర్తింపు ఇచ్చిన మూడో రాష్ట్రంగా కాలిఫోర్నియా నిలిచింది. ఈ నిర్ణయంతో ఇక్కడి ఎన్నారైలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు అనకాపల్లిలో జగన్ పర్యటన

## భారీగా ఏర్పాటు చేస్తున్న వైకాపా శ్రేణులు

**విశాఖపట్నం**


మాజీ సీఎం వైఎస్ జగన్ అనకాపల్లి జిల్లా పర్యటన ఖరారైంది.. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించనున్నారు. తాజాగా జగన్ పర్యటన షెడ్యూల్ విడుదల చేశారు.. బుధవారం ఉదయం 9.20 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరుతారు. 9.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు..10.15 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 11 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.. 11.30 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరుతారు.. 2 గంటలకు అనకాపల్లి జిల్లా మాకవరపాలెం చేరుకుంటారు.. అక్కడ నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలిస్తారు.. మధ్యాహ్నం 2.45 తిరిగి అక్కడ నుంచి బయలుదేరుతారు.. 04.15 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.. 04.45 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 6 గంటలకు బెంగుళూరుకు చేరుకుంటారు.. జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనకు షరతులతో కూడిన అనుమతి లభించింది. రూట్ మార్చి..18 కండీషన్లతో పోలీసులు అనుమతి ఇచ్చారు. పోలీసులు ప్రతిపాదించిన మార్గంలోనే జగన్ పర్యటన నిర్వహించేందుకు వైసీపీ నాయకత్వం అంగీకరించింది. ఈ అంశంపై మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులను జగన్మోహన్ రెడ్డి కలవకుండా చూసేందుకు పోలీసులు రూట్ మార్చారు. భద్రత, టూర్ ఏర్పాట్లపై పోలీసులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశాం. ఎయిర్ పోర్టు నుంచి మేం ప్రతిపాదించిన మార్గం కాకుండా ప్రత్యామ్నాయం మార్గంలో అనుమతి ఇస్తున్నట్టు చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన పర్మిషన్ ఎలా రావాలో.. ఎప్పుడు రావాలో మిమ్మల్ని మేం అడగలేదు. పోలీసులు తాజాగా ఇచ్చిన రూట్ మ్యాప్ ఆధారంగానే పర్యటన కొనసాగుతుంది.. స్టీల్ ఎ÷-లాంట్ కార్మికులు, నిర్వాసితులు మార్గ మధ్యలో జగన్మోహన్ రెడ్డిని కలవచ్చు.. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, బల్క్ డ్రగ్ పార్క్ సహా అన్ని సమస్యలపైన మా స్టాండ్ క్లియర్ గా ఉందని పేర్కొన్నారు.

# జగన్ పర్యటనకు ఇన్ని ఆంక్షలా

## 18 కండిషన్లు పెట్టారన్న మాజీమంత్రి అమర్‌నాథ్

**విశాఖపట్నం,**

:మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించిన పోలీసులు ఇచ్చిన కొత్త రూట్‌ను తాము అంగీకరిస్తున్నామని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పర్యటనకు అనుమతి ఇస్తూనే 18 కండిషన్లు పెట్టారన్నారు. పోలీసులు ఇన్ని నిబంధనలు పెట్టడం సమంజసం కాదని... పునఃసమీక్షించుకోవాలని కోరుతున్నామని మాజీ మంత్రి తెలిపారు. గురువారం జగన్ పర్యటన ఎయిర్ పోర్టు నుంచి ఎన్ఏడి కొత్త రోడ్డు, గోపాల పట్నం, వేపగుంట, అనకాపల్లి మీదగా ప్రయాణిస్తారని... నర్సీపట్నం మెడికల్ కళాశాలకు వెళ్తారని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కార్మికులు తమ బాధను చెప్పుకోవడానికి ఎయిర్ పోర్టుకు కానీ మార్గం మధ్యలో ఎక్కడికైనా రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. పోలీసుల రూట్ మార్చినంత మాత్రాన వైసీపీ తన మాటను మార్చదని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని.. తమ స్టాండ్ మారలేదని గుడివాడ అమర్‌నాథ్ తేల్చిచెప్పారు. ప్రజా ఉద్యమంలో భాగంగానే నర్సీపట్నం మెడికల్ కళాశాలకు జగన్ వస్తున్నారని మాజీ మంత్రి విడదల రజనీ తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలన్నది జగన్ ఆలోచన అని అందుకే 17 కళాశాలలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో 5 కళాశాలలను ఆల్రెడీ ప్రారంభించామన్నారు.



నర్సీపట్నం మెడికల్ కాలేజీకి సంబంధించి 2023 సంవత్సంలో జీఓ నెంబర్ 39 ఇచ్చామని గుర్తుచేశారు. ఈ మెడికల్ కాలేజీని 500 కోట్లతో నిర్మించ నున్నామని జీవో ఇచ్చాం.. ఈ జోవోను చూసి అయినా కూటమి నేతలు మాట్లాడాలి కదా అని ప్రశ్నించారు. నర్సీపట్నంలో ల్యాండ్ లేదని, కాలేజీ లేదని, పర్మిషన్లు లేవని అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ఇలా మాట్లాడిన నేతలు అంతా జగన్ కార్యక్రమానికి రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. వస్తే వివరాలు అందిస్తామని.. కాలేజీ నిర్మాణం ఎంత వరకు వచ్చిందో కూడా చూపిస్తామని మాజీ మంత్రి విడదల రజనీ పేర్కొన్నారు.

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# న్యాయమూర్తులపై పని ఒత్తిడి !

మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అవసరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి.

ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి. కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేంద్రప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో



కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ధ తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్ణయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.

# జగన్ అసమర్థత వల్లే వైద్య కళాశాలలకు దుస్థితి

**వైసిపి పాలనా పాపాలు శాపాలుగా మారాయి**

**జగన్ బాధ్యతాయుత విపక్షనేతగా వ్యవహరించాలి**

**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు**

**విశాఖపట్నం,**

గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని ఎపి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయక పోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్టాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు.

# 9న జగన్ ర్యాలీకి అనుమతి ఇవ్వలేం

**అనకాపల్లి,**

విశాఖలో జగన్ రోడ్‌షాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఇటీవలి కరూర్ ఘనట దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నం నుంచి మాకవరపాలెం వరకూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రోడ్ షోకు అనుమతి ఇవ్వలేమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ప్రకటించారు. మాకవరపాలెంలో నిర్మితమవుతున్న మెడికల్ కాలేజీ పనులను పరిశీలించడానికి ఈ నెల 9వ తేదీన జగన్ రానున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ విశాఖ నుంచి మాకవరపాలెం వరకు 63 కిలో మీటర్ల జాతీయ రహదారిపై కాన్వాయ్‌తో రావడానికి వైసీపీ శ్రేణులు అనుమతులు కోరినట్లు తెలిపారు. విశాఖ నుంచి మాకవరపాలెం వరకు హెలికాప్టర్‌పై మాజీ సీఎం జగన్ వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. జాతీయ రహదారి రోడ్డు మార్గంలో కూడళ్ల వద్ద జన సమీకరణ చేసే ఆలోచనలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా రోడ్డు మార్గంలో మాజీ సీఎం జగన్ పర్యటించేందుకు అనుమతులు నిరాకరిస్తున్నట్లు చెప్పారు. మాకవరపాలెం మెడికల్ కళాశాల వద్ద హెలిపాడ్ ఏర్పాటు చేసి జగన్ మోహన్ రెడ్డి హెలికాప్టర్‌లో వచ్చేలా అనుమతి ఇచ్చామన్నారు. తమిళనాడులో ఇటీవల విజయ్ నిర్వహించిన రోడ్ షోలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, వందమందికి పైగా గాయపడ్డారని గుర్తుచేశారు. ఇలాంటి దురదృష్ట కరమైన సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇందులో భాగంగానే మాజీ సీఎం జగన్ 63 కిలోమీటర్ల మేర కాన్వాయ్‌తో ప్రయాణించేందుకు అనుమతిని నిరాకరించామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనపై ఉత్కంఠకు తెరలేపింది. రోడ్డు మార్గం ద్వారా మెడికల్ కాలేజ్ పరిశీలనకు వెళ్లేందుకు అనుమతి లభించలేదు. తమిళనాడు కరూర్‌లో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో రోడ్డు మార్గం ద్వారా జగన్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వలేదని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ప్రకటించారు. జగన్ టూర్ కోసం భారీ జన సమీకరణ జరుగుతున్నందున 63 కిమీ రోడ్డు మార్గం ద్వారా వెళ్లేందుకు అవసరమైన భద్రత కల్పించడం కష్టం అని ఎస్పీ అన్నారు. హెలికాప్టర్ ద్వారా మెడికల్ కాలేజ్ పరిశీలనకు వెళ్లేందుకు అనుమతి కోరితే పరిశీలిస్తామని చెప్పారు.

# రోడ్డు మార్గం ద్వారానే జగన్ పర్యటన

**ఎవరు ఆపుతారో చూస్తాం**

**పోలీసులు భద్రత ఇవ్వకుంటే కార్యకర్తలు వస్తారు**

**మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరిక**

**అనకాపల్లి,**

రోడ్డు మార్గం ద్వారా జగన్ పర్యటన జరిగి తీరుతుందని మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఎవరు అవుతారో చూస్తాం. రోడ్డు మార్గం ద్వారానే జగన్ పర్యటన సాగి తీరుతుందన్నారు. మీరు సెక్యూరిటీ ఇవ్వలేకపోతే జగన్మోహన్ రెడ్డిని కాపాడుకునే బాధ్యత వైసీపీ కార్యకర్తలు తీసుకుంటారన్నారు. హెలికాప్టర్ కోసం పర్మిషన్ పెడితే పరిశీలిస్తామని పోలీసులు చెప్పడంపై నాకు వ్యక్తిగతంగా అనుమానాలు ఉన్నాయి. ముందు లేని అనుమతులు ఇప్పుడు ఎందుకు ఇస్తాం అంటున్నారు అనేది మా డౌట్. పోలీసులు ప్రేమలేఖలు రాయడం మానేసి జగన్మోహన్ రెడ్డికి భద్రత కల్పిస్తే సహకరిస్తాం. మెడికల్ కాలేజ్ గురించి వక్ర వ్యాఖ్యలు చేస్తున్న తాగుబోతులు, తిరుగుబోతు పెద్దలకు జగన్ గట్టిగా సమాధానం చెబుతారు' అని గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈనెల 9వ తేదీన వైఎస్ జగన్ విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి మాకవరపాలెం వెళ్లేందుకు సిద్ధమయ్యారు. విశాఖ నుంచి మాకవరపాలెం మెడికల్ కళాశాల వరకు వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో జన సమీకరణ చేస్తున్నారు. తమిళనాడులోని కరూర్‌లో జరిగిన ఘటన నేపథ్యంలో రోడ్డు మార్గాన వెళ్లేందుకు అనుమతి ఎస్పీ తుహీన్ సిన్హా ఇవ్వలేదు. హెలికాప్టర్ ద్వారా వెళ్లేందుకు అనుమతి కోరితే పరిశీలిస్తాం అని, మాకవరపాలెంలో హెలిపాడ్ ఏర్పాటు చేసేందుకు ఎటువంటి ఇబ్బంది లేదు అని ఎస్పీ అంటున్నారు. ఎస్పీ తుహీన్ సిన్హా ప్రకటనపై వైసీపీ స్పందించింది. అనుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా వైఎస్ జగన్ పర్యటన జరిగి తీరుతుందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. ఖచ్చితంగా మెడికల్ కాలేజ్ పరిశీలన కోసం తమ అధ్యక్షుడు వెళతారు అని తెలిచి చెప్పారు.

# ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా మెడికల్ కాలేజీలు

**ప్రభుత్వ రంగంలో వైద్య విద్యతను అందకుండా చేసే కుట్ర**

**9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తా**

**అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ**

**ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరణ**

**వైసిపి అధినేత, మాజీసిఎం జగన్ వెల్లడి**

**అమరావతి,**

ఈనెల 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తానని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలాగే అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం ఉంటుందని, మెడికల్ కాలేజీల ప్రైవటీకరణపై కరపత్రాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కోటి సంతకాలను రచ్చబండ కార్యక్రమాల ద్వారా సేకరిస్తామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గ సమన్వయ కర్త ప్రతిరోజూ రెండు గ్రామాలను సందర్శిస్తాడని, అలాగే నియోజకవర్గాల్లో రౌండ్ టేబుల్స్ ద్వారా చైతన్యపరిచే కార్యక్రమాలు ఉంటాయని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక విషయాలపై మాట్లాడారు. 'అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబర్ 12న ర్యాలీలు జరుగుతాయి. ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను. నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. నవంబర్ 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్ గారికి అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది' అని వైఎస్ జగన్ తెలిపారు. 'ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. మన హయాంలో నో వేకెన్సీ బోర్డులు చూశాం. ఎరువుల కోసం రైతులు రో÷–డడెక్కడం ఇప్పుడు చూస్తున్నాం. మన హయాంలో ఐదేళ్లలో ఎప్పుడూ అలాంటివి లేవు. ఎరువుల పంపిణీలో కూడా స్కాం చేశారు. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు' అని మాజీ సీఎం మండిపడ్డారు. 'భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా చేస్తున్నారు. మనం కొత్తగా పెట్టిన కాలేజీలను ఇప్పుడు తన బినామీలకు, మనుషులకు తెగనమ్ముతున్నాడు. మనం వచ్చేంత వరకూ రాష్ట్రంలో ఉన్నవి 12 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు మాత్రమే. మనం ఒక విజన్‌ను ఆవిష్కరించాం. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది. అలా చేయకపోతే ప్రైవేటు వాళ్లు ప్రజలను దోచుకుంటారు. ఇవి నడపకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయాన్ని ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పాలి. మనం ఉన్నప్పుడే 2023–24లోనే కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. మరో రెండు కాలేజీలు క్లాసులకు అందుబాటులోకి తెచ్చాం. తద్వారా 800 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. పులివెందులోల 50 సీట్లు ఔఓఅ ఇస్తే.. వద్దని చంద్రబాబు లెటర్ రాశాడు. మన హయాంలోనే అవసరమైన నిధులకు ౹÷నాన్సియల్ టై అప్ చేశాం. అమరావతికి 50వేల ఎకరాలు సరిపోవని, మరో 50వేల ఎకరాలు సేకరిస్తున్నాడు. మొదటి 50 వేల ఎకరాలకే మౌలిక సదుపాయాలకోసం రూ.1లక్ష కోట్లు ఖర్చు అవుతుందని చంద్రబాబు చెప్పాడు. ఇప్పుడు కేవలం మౌలిక సదుపాయాలకే 2 లక్షల కోట్లు అవుతుందని చెప్తున్నారు. అలాంటి లక్షల మందికి, కోట్ల మందికి వైద్యం అందించి, చిరస్థాయిగా నిలబడే ఆస్తులైన మెడికల్ కాలేజీలను అప్పనంగా అమ్మేస్తున్నారు. ఐదేళ్లలో రూ.5వేల కోట్లు పెట్టలేరా?. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది' అని నేతలను ఉద్దేశించి జగన్ అన్నారు.

# స్టాక్ మార్కెట్‌లో వరుస లాభాలు

**ముంబయి,**

: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు సూచీలకు బలాన్ని ఇచ్చాయి. క్యూ2 ఫలితాల సీజన్ ప్రారంభం వేళ ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది. ఈ కారణంగా సూచీలు స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 81,883.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,790.12) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,309.56 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో లాభాల స్వీకరణతో 136.63 పాయింట్ల లాభంతో 81,926.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 30.65 పాయింట్ల లాభపడి 25,108.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.78గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, ట్రెంట్, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.34 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3957 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# పారదర్శకంగా ఎయిరిండియా విమాన ప్రమాద దర్యాప్తు

**ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు: కేంద్రమంత్రి**

**న్యూఢిల్లీ,**

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాత దర్యాప్తు సాగుతోందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. దర్యాప్తుపై వస్తోన్న ఆందోళనలను రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. దర్యాప్తులో ఎటువంటి అవకతవకలు జరగడం లేదని.. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరుగుతోందన్నారు. విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఇచ్చిన ప్రాథమిక నివేదికపై విమర్శల నేపథ్యంలో కేంద్ర మంత్రి ఇలా స్పందించారు. విమాన ప్రమాదాల వ్యవహారాలను చూసే బాధ్యత ఏఏఐబీది. కేవలం వాస్తవాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. ఎవరి ప్రభావం దీనిపై ఉండదు. నిబంధనల ప్రకారం.. పారదర్శకంగా, స్వతంత్ర పద్ధతిలో దర్యాప్తు జరుగుతోంది. ప్రాథమిక నివేదికపై వ్యాఖ్యలు చేయడం తొందరపాటే అవుతుంది. అసలేం జరిగిందనే విషయంపై స్పష్టత రావాలంటే తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. దిల్లీలో ఓ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విలేకరులతో మాట్లాడారు. దేశంలోని అన్ని బోయింగ్ 787 విమానాల్లో క్షుణ్నంగా తనిఖీలు చేయాలని, ఎలక్ట్రికల్ వ్యవస్థల పనితీరుపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ 'ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్(ఎఫ్‌ఐపీ)' ఇటీవల డీజీసీఏకు లేఖ కూడా రాసిన విషయం తెలిసిందే. బోయింగ్ విమానాల్లోని భద్రత ప్రమాణాలపై గతంలోనూ తాము ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని అందులో గుర్తు చేసింది. ఈ క్రమంలోనే పౌర విమానయాన శాఖ మంత్రి క్లారిటీ ఇచ్చారు.

# నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతిని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రదానం చేస్తుంది.

బహుమతి గెలుచుకున్న ముగ్గురికి మొత్తం 11 మిలియన్ స్వీడిష్ కిరీటాల (శ్రీ1.2 మిలియన్లు) బహుమతి రానుంది. ఈ మొత్తాన్ని వాళ్లు ముగ్గురు పంచుకో నున్నారు. ఇప్పటికే తొలి నోబెల్ బహుమతి వైద్య రంగంలో ముగ్గురు వైద్యులకు సంయుక్తంగా లభించింది. మిగిలిన విభాగాల్లో నోబెల్ బహుమతుల విజేతల పేర్లను అక్టోబర్ 13వ తేదీ వరకు ప్రకటించనున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణం తరువాత ఈ నోబెల్ బహుమతులు అందజేస్తున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన సంపదలో ఎక్కువ భాగాన్ని వివిధ రంగాలలో బహుమతులను అందజేయడానికి వీలునామా రాశారు. 1895 నాటి ఆయన వీలునామా ప్రకారం.. గత ఏడాదిలో, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వారికి బహుమతులు ప్రదానం చేయాలని ఆయన నిర్దేశిరచారు. ప్రతి ఏడాది డిసెంబర్ 10న నోబెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి. ఈ రోజున నోబెల్ బహుమతులు గ్రహీతలకు ప్రదానం చేస్తారు. మొదటి నోబెల్ బహుమతులు 1901లో ప్రదానం చేశారు. నాటి నుంచి ఏటా అందజేస్తున్నారు. అప్పటి నుంచి కొన్ని సార్లు నోబెల్ బహుమతులు ఇవ్వని సందర్భాలు కూడా ఉన్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుంచి 1918 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం 1939 నుంచి 1945 వరకు కొనసాగిన సమయంలో నోబెల్ బహుమతులు ఇవ్వలేదు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

### వన్డే, టీ20 సిరీస్ కు ఆస్ట్రేలియా జట్లు ప్రకటన

ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య త్వరలో వన్డే, టీ20 సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ 19న ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ కు బీసీసీఐ బాధ్యతలు అప్పగించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా వైట్ బాల్ సిరీస్‌ల కోసం తమ ఆటగాళ్లను ప్రకటించింది. 2 ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్‌ను నియమించారు. క్రికెట్ ఆస్ట్రేలియా త్వరలో జరగనున్న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వైట్-బాల్ సిరీస్ కోసం తన జట్లను అక్టోబర్ 7న ప్రకటించింది. వన్డేల కోసం 15 మంది సభ్యుల జట్టును ఎంపిక చేయగా, తొలి రెండు టీ20లలో 14 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఆసీస్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ విశ్రాంతి తీసుకున్నాడు, దాంతో మిచెల్ మార్ష్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోనున్నాడు. ఆస్ట్రేలియా వన్డే వరల్డ్ కప్, భవిష్యత్ టోర్నమెంట్‌లకు జట్టును తయారుచేస్తుంది. దాంతో యువ ఆటగాళ్లు మాట్ రెన్షా, మిచెల్ ఓవెన్ వన్డేలలో అరంగేట్రం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎడమచేతి వాటం బ్యాటర్ మాట్ రెన్షా ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఆడుతూ నిలకడగా రాణించాడు. దాంతో చివరికి ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు వ్డేలో అరంగేట్రం చేయవచ్చు. జూలైలో శ్రీలంక ఏతో జరిగిన మ్యాచ్‌లలో ఇటీవలి స్కోర్లు 80, 106, 62 అతడికి జాతీయ జట్టు నుంచి పిలుపు వచ్చేలా చేశాయి. స్టీవ్ స్మిత్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్ వంటి సీనియర్ ఆటగాళ్లు ఈ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో 2027 న్డే ప్రపంచ కప్‌నకు ముందు ఆస్ట్రేలియా దీర్ఘకాలిక ప్లాన్ పై ఫోకస్ చేసింది. దాంతో రెన్షా మిడిల్ ఆర్డర్‌లో ఉండటం చాలా కీలకంమని ఆసీస్ మేనేజ్‌మెంట్ భావించింది. టీమిండియాతో తలపడే ఆస్ట్రేలియా జట్టుకు మిఛెల్ మార్ష్ కేప్టెన్ గా వ్యవహరించనున్నాడు. గాయాల కారణంగా గ్లెన్ మాక్స్‌వెల్, ప్యాట్ కమిన్స్ చోటు దక్కించుకోలేకపోయారు. వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు కమ్మిన్స్. ఇప్పుడిప్పుడే కోలుకుంటోన్నాడు. అతనికి మరింత విశ్రాంతి ఇవ్వాల్సి ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా భావించింది. అతన్ని జట్టులోకి తీసుకోలేదు. కమ్మిన్స్ స్థానంలో మిచెల్ మార్ష్ కు కేప్టెన్సీ పగ్గాలు అప్పగించింది. గ్లెన్ మాక్స్‌వెల్ కూడా గాయం నుంచి కోలుకోలేదు. రిస్ట్ ఫ్రాక్చర్ కు అతను ట్రీట్మెంట్ తీసుకుంటోన్నాడు. దీంతో భారత్ తో జరగబోయే వన్డే, టీ20 జట్ల నుండి అతన్ని తప్పించారు. బిగ్ బాష్ లీగ్ నాటికి మ్యాక్స్ వెల్ కోలుకునే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ పై వేటు పడింది. పేలవ ఫామ్ కారణంగా జట్టులో చోటు కోల్పోయాడు.

ఇండియాతో వన్డే, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్లు

ఆస్ట్రేలియా వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానోలీ, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), బెన్ ద్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ రెన్షా, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

టీ20లు (మొదటి 2 మ్యాచ్‌లు): మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమన్, జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా.


ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టు

భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్.

భారత టీ20%×% జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, శివం దూబే, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు సామ్సన్ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, రింకు సింగ్,హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

## చాపెల్ చేసిన తప్పు గంభీర్ కూడా చేస్తున్నాడా?

గౌతమ్ గంభీర్, హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు.. వరుస పరాజయాలు ఎదుర్కొంది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతుల్లో టెస్టు సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా, ఆస్ట్రేలియా టూర్‌లో టెస్టు సిరీస్ కోల్పోయింది. అయితే 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంతో గంభీర్ ఊరట దక్కింది. ఈ సక్సెస్ తర్వాత భారత జట్టులో చాలా మార్పులు వచ్చాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్లు, టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. తప్పుకున్నారని అనేకంటే, తప్పించారని అనడమే సమంజసమేమో! తాజాగా ఆస్ట్రేలియా టూర్‌కి ముందు రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించింది భారత జట్టు. శుభ్‌మన్ గిల్‌కి వన్డే, టెస్టు కెప్టెన్సీలను అప్పగించింది. ఇది భారత క్రికెట్ ఫ్యాన్స్‌కి 20 ఏళ్ల క్రితం జరిగిన సంఘటనను గుర్తుకు తెస్తోంది. 2007లో భారత జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న గ్రెగ్



ఛాపెల్, సౌరవ్ గంగూలీని కెప్టెన్సీ నుంచి తప్పించి, రాహుల్ ద్రావిడ్‌కి కెప్టెన్సీ అప్పగించాడు. ఈ మార్పు, టీమిండియాపై తీవ్రంగా ప్రభావం చూపించింది. ఆరంభంలో వరుస విజయాలు అందుకున్న రాహుల్ అండ్ టీమ్, 2007 వన్డే వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ చేతుల్లో చిత్తుగా ఓడి, గ్రూప్ స్టేజ్ నుంచే నిష్కమించింది. 2003 వన్డే వరల్డ్ కప్‌లో గంగూలీ కెప్టెన్సీలో ఫైనల్ చేరిన భారత జట్టు నుంచి ఇలాంటి పర్ఫామెన్స్ ఎవ్వరూ ఊహించలేదు. 2003 నుంచి 20 ఏళ్ల తర్వాత 2023లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వన్డే వరల్డ్ కప్ ఫైనల్ చేరింది భారత జట్టు. ఈసారి కూడా ఆస్ట్రేలియా చేతుల్లోనే ఫైనల్ ఓడింది. మళ్లీ 2027లో కొత్త కెప్టెన్ కెప్టెన్సీల ఆడనుంది. ఇవన్నీ చూస్తుంటే 2007 వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టుకి ఎదురైన పరాభవం, 2027 రిపీట్ అవుతుందేమోనని భారత క్రికెట్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు .

## రిషభ్ పంత్ రీఎంట్రీ!

టీమ్?ఇండియా బ్యాటర్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ అభిమానులకు గుడ్ న్యూస్. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడి, కొంతకాలం జట్టుకు దూరమైన పంత్ రీఎంట్రీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న రిషభ్, త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో తన సొంత జట్టు ఢిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే జట్టులోకి రావడమే కాకుండా రంజీ ట్రోఫీలో పంత్ ఢిల్లీ కెప్టెన్‌గానూ వ్యవహరిస్తాడని తెలుస్తోంది. నవంబర్ లో దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టుల సిరీస్?లో పంత్ టీమ్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇటీవల జరిగిన అండర్సన్ - తెందూల్కర్ ట్రోఫీ సమయంలో పాదానికి తీవ్ర గాయం కావడంతో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ గాయంతోనే ఓ మ్యాచ్‌లో క్రీజ్‌లోకి వచ్చి హాఫ్ సెంచరీ బాదాడు. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదం వద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరు వారాలు విశ్రాంతి అవసరమని వైద్య బృందం తెలిపింది. దీంతో అతడు ఆసియా కప్‌లో ఆడలేదు. అలాగే ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ పాల్గొనలేదు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉన్న పంత్ పూర్తిగా కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రిహాబిటేషన్?లో ఉన్న పంత్, ఈ వారం చివర్లో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో ఫిట్‌నెస్ టెస్టు హాజరుకానున్నాడు. అయితే ఇప్పటికే ఫిట్?గా ఉన్న పంత్, మొబిలిటీ వ్యాయామాలు, వెయిట్ ట్రైనింగ్ కసరత్తుల ద్వారా తన




పాదాన్ని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్?ను కూడా చేస్తున్నాడు. బీసీసీఐ నుంచి మెడికల్ క్లియరెన్స్ వస్తే పంత్ త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో ఢిల్లీ జట్టు తరఫున ఆడనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్?తో అక్టోబర్ 15 నుంచి జరిగే మ్యాచ్?లో బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే పంత్ ఈ మ్యాచ్?కు అందుబాటులో ఉండడం కాస్త కష్టమేనని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అంచనా వేస్తోంది. పంత్ ఫిట్ నెస్ సాధించి ఢిల్లీ తరఫున బరిలోకి దిగితే ఆ జట్టుకు అతడే కెప్టెన్?గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్ జీ) కి నేతృత్వంలో వహిస్తున్న ఆయుశ్ బదోని ఢిల్లీ రంజీ జట్టుకు కెప్టెన్?గా



వ్యవహరిస్తున్నాడు.టెస్టుల్లో భారత వైస్-కెప్టెన్ అయిన పంత్, గత ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టాడు. ఆ సిరీస్ ఏడు ఇన్నింగ్స్?లో 68.42 సగటుతో 479 రన్స్ బాదాడు. అందులో రెండు సెంచరీలు, మూడు హాఫ్ శతకాలు కూడా సాధించాడు. అయితే మాంచెస్టర్ టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్ కుడి పాదాన్ని తాకడంతో పంత్ విలవిల్లాడాడు. అయినప్పటికీ, ధైర్యంగా తిరిగి బ్యాటింగ్‌కి వచ్చి జట్టుకు విలువైన రన్స్ చేశాడు. పంత్ మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇస్తే, భారత టెస్ట్ జట్టుకు అతని అనుభవం, దూకుడు చాలా ఉపయోగపడతాయి. అయితే బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ నుంచి ఇంకా ఫిట్?నెస్ సర్టిఫికేట్ అందకపోవడంతో అక్టోబర్ 19నుంచి ఆసీస్ తో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కు పంత్ దూరంగా ఉన్నాడు. కాగా, విండీస్?తో తాజాగా జరుగుతున్న టెస్టు సిరీస్ కు పంత్ దూరమవ్వడంతో అతడి స్థానంలో ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్ గా ధ్రువ్ జురెల్ ను జట్టులోకి తీసుకున్నారు. ఈ ప్లేయర్ లో అహ్మదాబాద్ లో జరిగిన టెస్టుల్లో సెంచరీ (125) తో అందరినీ ఆకట్టుకున్నాడు. వికెట్ కీపింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో ధ్రువ్ జురెల్ పై అందరూ ప్రశంసలు కురిపించారు. చాలా మంది అతన్ని స్పెషలిస్ట్ బ్యాటర్ గా ఆడించాలని కోరుతున్నారు.



## సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చిన రింకూ సింగ్!

ఆసియా కప్ 2025 టోర్నీలో ఒకే ఒక్క బంతి ఆడిన టీమిండియా ఫినిషర్ రింకూ సింగ్ .. బౌండరీతో విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. టోర్నీకి ముందే ఆఖరి బంతి ఆడి, విన్నింగ్ షాట్ కొట్టాలని ఉందని బ్రాడ్ కాస్టర్ యాంకర్‌కు చెప్పిన రింకూ సింగ్.. అందుకు తగ్గట్లే ఫైనల్లోనే ఆడి టీమిండియాకు విజయాన్నందించాడు. ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నా రింకూ సింగ్.. తన



సోదరికి ఖరీదైన బహుమతిని ఇచ్చాడు. లక్ష రూపాయల ఎలక్ట్రిక్ స్కూటర్‌ను గిఫ్ట్‌గా ఇచ్చి తన సోదరిని సర్‌ప్రైజ్ చేశాడు.ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తన తల్లి, తండ్రి, సోదరితో కలిసి స్కూటీపై దిగిన ఈ ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. అతని సోదరి కూడా రింకూ సింగ్‌కు థ్యాంక్స్ చెబుతూ సోషల్ మీడియా వేదికగా ఈ ఫొటోలను పోస్ట్ పెట్టింది. కొన్ని నెలల క్రితం రింకూ సింగ్ తన తండ్రికి స్పోర్ట్స్ బైక్‌ను బహుమతిగా ఇచ్చాడు. తాజాగా తన సోదరి కోరికను నెరవేర్చాడు.ఆసియా కప్ 2025 టోర్నీలో బెంచ్‌కే పరిమితమైన రింకూ సింగ్.. వాటర్ బాయ్‌గా సేవలందించాడు. కానీ అతని




అదృష్టమో ఏమో కానీ ఫైనల్ మ్యాచ్‌లో తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. క్రీజులోకి వచ్చి ఒకే ఒక్క బంతిని ఎదుర్కొని టీమిండియా విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఎన్ని బంతులాడమని కాదు, విన్నింగ్ షాట్ కొట్టమా లేదా? అని మ్యాచ్ అనంతరం రింకూ సింగ్ సంతోషం వ్యక్తం చేశాడు. ఈ టోర్నీ అనంతరం తన స్వస్థలం అలీఘర్‌కు వచ్చిన రింకూ సింగ్.. తన సోదరి నేహాకు రూ. లక్ష విలువ గల %జఱఝ జఞ%2 ఎలెక్ట్రిక్ స్కూటర్‌ను బహుమతిగా ఇచ్చాడు. అత్యంత నిరుపేద కుటుంబం నుంచి వచ్చి స్టార్ క్రికెటర్‌గా ఎదిగిన రింకూ సింగ్.. తన మూలాలను మాత్రం మరిచిపోలేదు. ఐపీఎల్ ద్వారా వచ్చిన డబ్బుతో అలీఘర్‌లో సుమారు రూ. 3.5 కోట్లకు మూడంతస్థుల భారీ భవనాన్ని కొనుగోలు చేశాడు.ఆ ఇంటికి తన తల్లి పేరు వచ్చేలా వీణ ప్యాలెస్ అని పెట్టాడు. సైకిల్, స్కూటర్‌పై గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేసిన తన తండ్రికి స్పోర్ట్స్ బైక్‌ను బహుమతిగా ఇచ్చాడు. త్వరలోనే రింకూ సింగ్ ఓ ఇంటివాడు కాబోతున్నాడు. యూపీ ఎంపీ అయిన ప్రియా సరోజ్‌తో రింకూ సింగ్‌కు నిశ్చితార్థం అయిన సంగతి తెలిసిందే. ప్రియా సరోజ్‌ను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రేమలోకి దింపినట్లు రింకూ సింగ్‌నే స్వయంగా వెల్లడించాడు.



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు.

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**అక్షర కలం /నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 08 .**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. ఈ సారి వరి కొనుగోళ్ల ప్రక్రియలో ఎవరైనా బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ మీటింగ్ హాల్ లో జిల్లా పౌర సరఫరా శాఖ – సంస్థ ఆధ్వర్యంలో 2025 – 26 వానాకాలం (ఖరీఫ్) వరి ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల కు సంబంధించింది వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ప్యాక్స్, పోలీసు, ఆర్టీఓ, మార్కెటింగ్, మెప్మా అధికారులు సమన్వయంతో ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు నిబంధనల మేరకు సక్రమంగా నిర్వహించాలని ఆమె సూచించారు. అయితే సమావేశాల్లో చర్చించేది వేరు.. క్షేత్రస్థాయిలో జరిగేది వేరు అని ఈ సారి మాత్రం గత సీజన్ లో జరిగిన పొరపాట్ల కు తావు ఇవ్వకుండా అధికారులంతా జాగ్రత్తగా ఉండి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సజావు గా కొనసాగించాలన్నారు. గత సీజన్ లో రూ. 460 కోట్ల వరి ధాన్యాన్ని జిల్లా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని, ఈ సీజన్ లో ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆమె చెప్పారు. కొనుగోళ్ల లో నిబంధనలు పాటించకపోతే శాఖా పరమైన చర్యలు ఉంటాయని పునరుద్ఘాటించారు. జిల్లాలోని అన్ని కేంద్రాల పై డిఆర్డీఏ, డిసిఒ పర్యవేక్షణ ఉండాలన్నారు. మండల మానిటరింగ్ కమిటీ రోజూ కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల బాధ్యతలు లేని అధికారులంతా కొనుగోలు కేంద్రాలను పరిశీలించాల్సిందేనని కలెక్టర్ తేల్చి చెప్పారు. ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.





జిల్లాలో ఈ సారి ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా 110 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీ లో పొందుపరచాలన్నారు. కొనుగోలు రవాణా, డ్రై మిషన్,ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మ్యాచ్చుర్స్, ఆటోమేటిక్ జాలి మిషన్లు, ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్యాడి సెంటర్లను ఎత్తైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. సదస్సులో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ.. ఈ నెల రెండో వారంలో జిల్లాలో వరి కొనుగోళ్లు ప్రారంభం అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదికను బట్టి తెలిసిందని, అంతలోపు కేంద్రాల ఏర్పాటు, వసతి సౌకర్యాలు, గన్నీ సంచుల నిల్వ, అందుబాటులో టార్ఫా లిన్లు ఉంచుకోవాలన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అన్నారు. గత సీజన్ లో జిల్లాలో 190 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఈ ఖరీఫ్ సీజన్ లో 312 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని ఆయన తెలిపారు. గత సీజన్ కంటే అదనంగా 112 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే ఆస్కారం ఉందన్నారు. కేంద్రాల నుంచి ధాన్యం బస్తాల నుంచి రైస్ మిల్లులకు చేరవేసేందుకు ఈ సారి ముగ్గురు కాంట్రాక్టర్లు 60 చొప్పున లారీలను అందుబాటులో ఉంచుతారని, ముందుగానే లారీల లిస్టు ఇస్తే ఆర్టీవో అధికారులతో పరిశీలింప చేయిస్తామని ఆయన చెప్పారు. కొనుగోళ్ల లో ముఖ్య భూమిక పోషించే ఏఈఓ లు తమ తమ పరిధిలో హార్వెస్టర్ల తో ఒక సమావేశం నిర్వహించి ఏ ప్రాంతంలో వరి కోతకు వచ్చిందనే వివరాలు తెలుసుకుంటే సమస్య ఉండదని అదనపు కలెక్టర్ సూచించారు. మొత్తానికి రైతు కొనుగోలు కేంద్రానికి వచ్చి ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం విక్రయించి, రైతు ఖాతా లో డబ్బు జమ చేసే ప్రక్రియ ను సజావుగా కొనసాగించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ఆదిత్య, ఆర్డీవో రామచందర్ నాయక్, డి ఆర్ డి ఓ మొగులప్ప, డీ ఎస్పీ నల్లపు లింగయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా పౌర సరఫరాల అధికారి బాల్ రాజ్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ సైదులు, ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, డీసీఓ,సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు, ఐకెపి, మెప్మా, ప్యాక్స్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించండి

## అధికారులకు చిట్యాల రైతుల విన్నపం....

**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి :**

పత్తి రైతుల కష్టాలను తెలుసుకొని తక్షణమే సిసి మార్కెట్లను తెరవాలని చిట్యాల మండల పత్తి రైతులు బుధవారం అధికారులను డిమాండ్ చేశారు. పత్తి పంటపై చీడపురుగుల ప్రభావం తీవ్రంగా ఉండడం వలన పంట పూర్తిగా దెబ్బతిని రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఎరువులకు, క్రిమిసంహారకాలకు, పంట సాగుకు అధిక మొత్తంలో అప్పులు చేసి పెట్టుబడి పెట్టి నష్టపోయామన్నారు. మరోవైపు అకాల వర్షాల వలన పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని, చేనులోని పత్తి తడిసి పూర్తిగా రైతులకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధిక మొత్తంలో రైతులు పత్తి పంటను సాగు చేయడం వలన కూలీల కొరతతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే రైతులకు పత్తి అమ్ముకోవడానికి తక్షణమే సిసి మార్కెట్ తెరవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారని రైతుల పక్షాన కన్నెబోయిన మహాలింగం తెలిపారు.

# ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన వీడియో కాన్ఫరెన్స్.





**అక్షర కలం నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,08,**

ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన" కార్యక్రమం పై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ వారి ఆధ్వర్యంలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన కు తెలంగాణ రాష్ట్రం నుంచి నారాయణపేట జిల్లా ఎంపిక అయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ వీసీ కి హాజరయ్యారు. ఈ వీసీ లో కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది 'ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన' లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా...వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణ లభ్యతను సులభతరం చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న వ్యవసాయ అనుబంధ శాఖల కార్యక్రమాలన్నీ సమన్వయంతో నిర్వహణ చేయవలసి ఉంటుందని.. అన్ని శాఖల సమన్వయం కోసం చేయవలసిన యాక్షన్ ప్లాన్, విధివిధానాల గురించి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వ్యవసాయ, మత్స్య, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులకు దిశ నిర్దేశం చేస్తూ.. పిఎండిడికేవై కార్యక్రమానికి మన జిల్లా ఎంపికైనందున అధికారులందరూ సమన్వయంతో పనిచేసి త్వరలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని.. జిల్లాను కార్యక్రమ కార్యాచరణలో అగ్రగామిగా నిలపాలని సూచించారు. ఈ వీసీ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, డి ఆర్డీ ఓ మొగులప్ప, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్ ఎన్నికల్లె కలసికట్టుగా కృషి

## పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం

## ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి

## పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్, అక్షర కలం**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర పార్టీ నేతలు హాజరయ్యారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే దీనిపై తదుపరి ఆలోచన చేస్తామని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు - ఎస్సై వెంకటేశ్వర్లు

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08,**




నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రోజు నారాయణపేట బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో నారాయణపేట పోలీసులు గోపాల్, రవి కుమార్ లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జగన్ వీకెండ్ పాలిటిక్స్

## నిబంధనలు ఉల్లంఘిస్తే మక్కెలు విరగ్గొడుతాం

## మాకవనరపాలెం పర్యటపై గంటా విమర్శలు



**విశాఖపట్నం,**

వైకాపా అధ్యక్షుడు జగన్ వారాంతపు రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. పర్యటనల పేరుతో హడావుడి చేయాలనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా పాలనలో తమ ఇళ్లకు తాళాలు వేసి అడ్డుకున్నారన్నారు. జగన్ పరామర్శలకు మా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సత్తెనపల్లి, గుంటూరు మిర్చియార్డు, రాప్తాడు, నెల్లూరు పర్యటనకు పోలీసులు అనుమతి ఇచ్చారు. విశాఖలో పరిశ్రమల అభివృద్ధిని అడ్డుకునేందుకే వైకాపా కుట్ర రాజకీయాలు చేస్తోంది. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో జగన్ పర్యటనకు భారీగా జన సమీకరణ చేయాలని ఆ పార్టీ నేతలు కుట్ర చేశారు. విశాఖలో గురువారం మహిళల ప్రపంచకప్ మ్యాచ్ జరుగుతోంది. వైకాపా నాయకులు ఇష్టానుసారం చేస్తామంటే చూస్తూ ఊరుకోం అని గంటా శ్రీనివాసరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ పర్యటనపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గురువారం జగన్ విశాఖకు వచ్చి నర్సీపట్నం మెడికల్ కాలేజ్‌కు వెళ్తామని అంటున్నారని.. ఎయిర్ పోర్ట్ నుంచి నర్సీపట్నం వరకు 63 కిలో మీటర్లు రోడ్ షో వేయాలని వైసీపీ ప్లాన్ చేసిందన్నారు. చాలా దూరం కాబట్టి హెలికాప్టర్‌లో వెళ్ళమని పోలీసులు చెప్పారని తెలిపారు. వైసీపీ హయాంలో పాలన ఎలా జరిగిందో అందరికీ తెలిసిందే అని చెప్పుకొచ్చారు. ఎయిర్ పోర్ట్‌లో ఆనాడు చంద్రబాబును అడ్డుకున్నారని.. పవన్ కళ్యాణ్‌ను అడ్డుకున్నట్లు తాము చేయగలమన్నారు. కానీ అలా చేయమని.. జగన్ పర్యటనకు అనుమతులు ఇచ్చామన్నారు. గతంలో కూడా ఏపీలో చాలా చోట్ల జగన్ పర్యటనకు అనుమతి ఇచ్చామని.. ఎలాంటి సంఘటనలు జరిగాయో అందరికీ తెలుసని మాజీ మంత్రి అన్నారు. జగన్ తన పర్యటనలో లా అండ్ ఆర్డర్‌కు ఇబ్బందులు కలిగించారని విమర్శించారు. విశాఖలో మహిళల క్రికెట్ మ్యాచ్ ఉందని... ఇటువంటి సమయంలో జగన్ వస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలు కట్టాలని అనుకున్నారని తెలిపారు. నర్సీపట్నం మెడికల్ కాలేజ్ పునాది స్థాయిలో ఉంటే.. వైసీపీ కార్యాలయాలు మాత్రం మహారాజ ప్యాలెస్‌లా కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. రుషికొండలో ప్రజా ధనంతో ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. జగన్ కల్తీ మద్యం కోసం మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని దుయ్యబట్టారు. తమిళనాడులో విజయ్ కార్యక్రమంలో 40 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. గుడివాడ అమర్నాథ్ అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎవరు అడ్డుకుంటారో చూస్తామంటే.. మక్కెలు ఇరగ కొడతామని మాజీ మంత్రి హెచ్చరించారు. ట్టానికి ఎవరూ అతీతులు కారని.. నిబంధన ఉల్లంఘిస్తే చట్టం తన పని చేసుకుపోతుందన్నారు. జగన్ వి వీకెండ్ రాజకీయాలని విమర్శించారు. దేని కోసం కోటి మందితో సంతకాలు చేస్తామని అంటున్నారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం కాదన్నారు. జగన్‌కు అక్కడికి వెళ్లడానికి సిగ్గు ఉండాలని విమర్శించారు. హద్దు మీరితే... తోక ఎలా కట్ చేయాలో చంద్రబాబుకు తెలుసన్నారు. ఇటీవల పెద్దిపాలెంలో ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు అత్యంత రహస్యంగా మీటింగ్ పెట్టారని.. అంత రహస్యంగా సమావేశాన్ని ఎందుకు పెట్టాల్సి వచ్చిందో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

# మొదటి విడత జెడ్ పి టి ,ఎం పి టి సి ఎన్నికల నామినేషన్ల ను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.


**సూర్యాపేట అక్షర కలం ప్రతినిధి :**

బుధవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ విసి హాల్ నుండి జిల్లాలోని ఆర్డీఓ లు, తహసీల్దార్ లు, పోలీస్ సిబ్బంది,ఎంపిడిఓ లు, ఆర్వో లతో జడ్పీటీసి, ఎంపిటిసి ఎన్నికల, నామినేషన్ ప్రక్రియలపై వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు (9.10.2025)సూర్యాపేట డివిజన్ పరిధిలోని 11 జడ్పీటీసీ, 112 ఎంపిటిసి స్థానాలకు చెందిన ఆర్వో లు రేపు ఉదయం 8:00 గంటలకే ఆర్వో కార్యాలయాలకు చేరుకొని ఆర్వో కేంద్రాలనుండి 100 మీటర్ల దూరం మార్కింగ్ చేయాలని,10 :00 గంటలకు ఎన్నికల నోటీసు జారీ చేసి నోటీసు బోర్డు లో ప్రదర్శించాలని సూచించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ లకు సంబంధించిన ఆర్వోలు ప్రాదేశిక నియోజకవర్గాలు తెలిపేలా ఫ్లెక్సీ లను ఏర్పాటు చేసుకోవాలని, నామినేషన్ లకు సంబందించిన మెటీరియల్ అందుబాటులో ఉంచుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసేటప్పుడు అభ్యర్థి తో కలిపి ముగ్గురు కి మాత్రమే ఆర్వో ఛాంబర్ లోకి అనుమతి ఉంటుందని అలాగే ఒక్క వాహనం కి అనుమతి ఉందని తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అభ్యర్థులనుండి నామినేషన్ పత్రాలు స్వీకరించాలని అన్నారు. ప్రతి రోజూ నామినేషన్ లకు సంబందించిన వివరాలు తెలియజేయాలనీ తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ఏలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా అందరు సమన్వయము చేసుకుంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు. అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద పటిష్టంగా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ప్రతి వాహనం తనిఖీ చేయాలని సూచించారు. జిల్లా ఎస్పి కే నరసింహ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని, అన్ని ఆర్వో కార్యాలయాల వద్ద బందోబస్త్ ఏర్పాటు చేస్తామని, అంతరాష్ట్ర సరిహద్దులో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేస్తామని,జిల్లాలో ఎన్నికలు సవ్యంగా జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జడ్పీ సిఈ ఓ వివి అప్పారావు, డిపి యాదగిరి, జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫి రెన్స్ కి హాజరయ్యారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక






# కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.








# కమల్, రజనీ మల్టీస్టారర్ మూవీ

అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అధికారికమైనప్పటినుంచి దీనికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన స్పందిస్తూ... తాను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని తెలిపారు. ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శకత్వం మీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాను. కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేనని అన్నారు. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసించారు. ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడించారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే.



# నాగ్ అశ్విన్: ఆలియాకు షాక్.. సాయి పల్లవితో చర్చలు..

దర్శకుడిగా చేసింది తక్కువ సినిమాలే అయినా.. ప్రేక్షకుల మెప్పు పొందాడు నాగ్ అశ్విన్. 'కల్కి - 2898ఏడి' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపుకున్నాడు. ప్రభాస్ హీరోగా నటించిన ఈ చిత్రం బ్లాక్‌బాస్టర్ కావడంతో పాటు రూ.1000 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని అప్పుడే ప్రకటించారు. అయితే ఈ సీక్వెల్ ప్రారంభించడానికి ముందు నాగ్ అశ్విన్ ఒక లేడీ ఓరియెంటెడ్ సినిమా తెరకెక్కిస్తున్నాడని సమాచారం. రెచ్చిపోయిన టిడిపి మూకలు.... యువతిపై కత్తితో దాడి ఈ లేడీ ఓరియెంటెడ్ సినిమా కూడా పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అయితే ఇప్పటికే ఈ సినిమా కథను బాలీవుడ్ బ్యూటీ ఆలియా భట్‌కు నాగ్ అశ్విన్ వినిపించగా.. ఆమె ఒకె చెప్పినట్లు సమాచారం. అయితే ఇప్పుడు ఈ ప్రాజెక్టు నుంచి ఆలియా తప్పుకుందని టాక్ వినిపిస్తోంది.





# కార్తికేయ తొలిహీరో..అల్లరి నరేశ్

మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్ధం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది.




# అప్పుడే ఓటిటిలోకి ఇడ్లీ కొట్టు

తమిళ స్టార్ హీరో ధనుష్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా తెలుగులో ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న దసరా కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచే థియేటర్లలో మంచి హిట్ టాక్ దక్కించుకుంది. విమర్శకుల ప్రశంసలు, ప్రేక్షకుల ఆదరణ ? రెండింటిని సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్టు టాక్ నడుస్తోంది.రిలీజ్ అయిన నెల రోజుల్లోపే డిజిటల్ ప్రీమియర్‌కి వస్తుందన్న వార్త ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం, ఇడ్లీ కడై ఓటీటీ హక్కులను నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకొగా. ఈ సినిమా అక్టోబర్ 29 నుంచి నెట్‌ప్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని టాక్ వినిపిస్తోంది. అంటే, థియేటర్లలో ఇంకా రన్ అవుతున్నప్పుడే డిజిటల్ ఎ÷-లాట్‌ఫార్మ్‌కి రావడం పెద్ద సర్ప్రైజ్. ఇక ధనుష్ కేవలం హీరోగానే కాకుండా రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా కూడా పనిచేయడం ఈ మూవీకి మరింత హైప్ తెచ్చింది. అరుణ్ విజయ్, సత్యరాజ్, సముద్రఖని, నిత్యా మీనన్, షాలిని పాండే వంటి స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి...ఆదాసు విక్రమ్ మాదిగ



**అక్షరకలం ప్రతినిధి**

మంత్రి పొన్నం ప్రభాకర్ ను కేబినెట్ నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ దళిత సంఘాల నాయకులు ఆదాసు విక్రమ్ మాదిగ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఉద్దేశించి దున్నపోతు అని చేసిన వ్యాఖ్యలు సరైంది కాదని ఇది దళిత జాతికే అవమానమని దళిత సంఘాల నాయకులు ఆదాసు విక్రమ్ మాదిగ మండిపడ్డారు. కేబినెట్ మంత్రి గా ఉండి అలా ఎలా అంటారని ప్రశ్నించారు. సహచర మంత్రిని గౌరవించని పొన్నంను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఆడపిల్లలు వేధింపులకు గురైతే ధైర్యంగా షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి...జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్





**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 08**

ధన్వాడ లోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్, కామెంట్స్, తప్పుడు మెసేజ్లు, మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు లు మాట్లాడుతూ... మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం నెం 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు అలాగే ఎ హెచ్ టి యు మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి ఆర్గనైజ్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, బాల్య వివాహాలు చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా ఎ హెచ్ టి యు పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణ చదువుపై శ్రద్ధ కలిగి ఉండాలని చిన్నప్పటినుండి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# స్థానిక ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి.

**– దీక్షా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే లు**





**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 08**

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో బుధవారం జిన్నారం గ్రామంలో జరిగిన మరికల్ మండలంలోని జిన్నారం, కన్మనూర్, చిత్తునూర్, ఎక్లాస్పూర్, బుడ్డెగాని తండా, గ్రామాల బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు ఎస్. రాజావర్ధన్ రెడ్డి మరియు నర్వ పార్టీ అధ్యక్షులు. మహేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో అదిక సంఖ్య లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆయ గ్రామాల మాజీ ఎంపీటీసీ లు మాజీ సర్పంచులు,మరియు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీని గెలిపించాల్సిందిగా దిశా నిర్ధేశం చేసారు.

# ధన్వాడలో చెత్తా నిండిన పట్టించుకోని అధికారులు .



**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్, 08**

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ కేంద్రంలో నారాయణపేట వెళ్లే రహదారిలో రోడ్డు పక్కనే చెత్తాచెదారం వెయ్యడంతో దుర్వాసన వెదజల్లుతుందని ధన్వాడ ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ధన్వాడ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించే ఏర్పాట్లు తీసుకోవాలని ధన్వాడ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నిర్దేశించిన ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి మించి ఖర్చు చేయరాదు.. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**అక్షర కలం, నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,08**



స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషనర్ నిర్దేశించిన ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి కంటే ఎక్కువ ఖర్చు చేయరాదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. రెండో సాదారణ ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచి అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు



బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషనర్ నిర్దేశించిన వ్యయం ప్రకారమే ఆయా అభ్యర్థులు ఎన్నికల ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అయితే ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ అభ్యర్థి ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి లక్షా 50 వేలు, సర్పంచి అభ్యర్థుల ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 2లక్షల 50 వేలు (5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీలో) అంతలోపు జనాభా ఉన్న






పంచాయతీలలో లక్షా 50 వేలు మాత్రమే అని, దీనిని అనుసరించి ఆయా గ్రామ పంచాయతీలలో వార్డు అభ్యర్థుల ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 30 నుంచి 50 వేలు ఉంటుందని ఆమె వెల్లడించారు. కాగా నామినేషన్ వేసిన రోజు నుంచి ఓట్ల లెక్కింపు చివరి రోజు వరకు ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిగణలోకి వస్తుందన్నారు. ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితికి మించి ఖర్చు చేసిన అభ్యర్థి ఒకవేళ గెలిచినా డిస్ క్వాలిఫై అవుతారని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్నింటిపై అభ్యంతరాలు వ్యక్తం చేయగా, వాటిని నిబంధనల మేరకు పరిశీలించి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కూడిన అధికారుల బృందం తగు నిర్ణయం తీసుకుంటుంది అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే కాకుండా బస్సులో మర్చిపోయిన విలువైన వస్తువులను కూడా ఆర్టీసీ ప్రయాణికులకు సురక్షితంగా అందిస్తోంది.

**అక్షర కలం/ ప్రతినిధి :**

సిద్దిపేట నుండి హనుమకొండ కు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మహిళా ప్రయాణికురాలు శోభారాణి నాలుగు తులాల బంగారం, బట్టలతో కూడిన బ్యాగును బస్సులోనే మర్చిపోయింది.





హనుమకొండ పెట్రోల్ బంకు వద్ద దిగిన మహిళ బస్సులో బ్యాగ్ మర్చిపోవడాన్ని గమనించి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. వెంటనే పోలీసులు ఆర్టీసీ అధికారులకు ఫోన్ చేసి అప్రమత్తం చేశారు. బాధితురాలి ఫిర్యాదుతో అప్రమత్తమైన ఆర్టీసీ అధికారులు బస్ నంబర్ %ు+ 36 ్గ % 0102 సిద్దిపేట బస్ డిపో బస్సు డ్రైవర్ మల్లయ్య, కండక్టర్ శంకర్ లను అప్రమత్తం చేసి హుస్నాబాద్ బస్టాండ్ లో బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. మహిళకు సమాచారం అందించి తిరిగి హుస్నాబాద్ బస్టాండులో సురక్షితంగా బ్యాగును మహిళకు అందించారు. బట్టలు, బంగారంతో కూడిన బ్యాగును సురక్షితంగా అందించిన హుస్నాబాద్ ఆర్టీసీ కంట్రోలర్ లకావత్ హరి, సెక్యూరిటీ సిబ్బంది లకావత్ వెంకటేష్, మహేందర్ లకు మహిళా ప్రయాణికురాలు ధన్యవాదాలు తెలిపారు.



# పేదల బియ్యం పక్కదారి

**– రోజు రోజుకు పెరుగుతున్న రేషన్ బియ్యం దందా.!**

**– సన్నబియ్యం అవ్వడంతో పెరిగిన**

**రేషన్ అక్రమ రవాణా..వైరా ఎస్సై పవన్ పట్టివేత..**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

– ఖమ్మం: పేదల కడుపు నింపేందుకు దొడ్డు బియ్యం తినలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు సన్నబియ్యం అందించాలనే దృఢ సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేషన్ ధ్వారా పంపిణీ చేస్తోంది. ఇదే అదనుగా రేషన్ అక్రమార్కులు అక్రమ వ్యాపారం కోసం మరింతగా రేషన్ దందాకు పాల్పడుతున్నారు. ఇటీవల వైరా లో పట్టుబడిన సంఘటన అందుకు నిదర్శనం. నిరుపేదల కడుపునింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సన్నబియ్యం రేషన్ అక్రమార్కులకి ఆర్థిక వనరుల మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కల్లూరు మండలంలో ఆంధ్రకు చెందిన రేషన్ మాఫియా డాన్ రేషన్ డీలర్లు వద్దనే కొని రైస్ మిల్లులకు తరలిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. వేరే రాష్ట్రంలో నివాసముంటు ఇలాంటి తతంగాల కు కొందరి దళారులను ఏర్పాటు చేసుకొని రేషన్ దందాను నాలుగేళ్లుగా జరిపిస్తూ... పలు అధికారులను తన వశం చేసుకొని మరీ నిరభ్యంతరంగా రేషన్ దందాను కొనసాగిస్తున్నారని ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఒకవైపు అధికారులు మరోవైపు రాజకీయ అండదండలు పెంచుకుని దర్జాగా రేషన్ దందాతో పేదల కడుపు కొట్టి అక్రమ సంపాదన తో రూ.లక్షలు సంపాధిస్తున్నారని పేదప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**– రేషన్ డీలర్లు కూడా పాత్రధారులా.?**

– నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తున్న నేపథ్యంలో పలువురు రేషన్ డీలర్లు సైతం ఈ రేషన్ దందాతో 'కీ'లక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. రేషన్ దందాలో అధికారులు, డీలర్లు, రాజకీయ పలుకుడి ఉన్న వ్యక్తులు సైతం భాగస్వామ్యం వహిస్తున్నారని, ఇటువంటి వారిపై ఉన్నతాధికారులు స్పందించి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేద ప్రజలు కోరుతున్నారు.

అక్షరకలం

# రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడత జడ్పీటిసి ,ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ జారీకి సిద్ధం

**జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట అక్టోబర్ 8 అక్షర కలం ప్రతినిధి**

బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ,ఎన్నికల అధికారులతో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత జెడ్ పిటి సి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లాకు సంబంధించి మొదటి విడతన ఈ నెల 9 న 11 జడ్పిటిసిలు, 112 ఎంపీటీసీలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి ఆర్వో, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని , పునఃచరణ శిక్షణ కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల ప్రక్రియకు తాము సిద్ధంగా ఉన్నామని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను నియమించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు పంపించడం జరుగుతుందని, అలాగే నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జెడ్పి సీఈవో అప్పారావు, డిపిఓ యాదగిరి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# తాతల ఆస్తి... అందరికీ వర్తిస్తుంది...

**కొల్చారం, అక్టోబర్ 08 (అక్షర కలం):-**



మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నగనాపూర్ గ్రామ శివారులో గల చింతల గడ్డ వద్ద ఉన్న మా భూమి అని నాటు వేసిన విట్టడి నరేందర్ రెడ్డి, చింతల గడ్డ గల పొలం సర్వేనెంబర్ 443/ఈ 21 ఆయన ఒక్కన్ని కి సంబంధించింది కాదని విట్టడి కొండల్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గత 1985 సంవత్సరంలో మా తండ్రి ఎల్లారెడ్డి పొలాన్ని సాగు చేసి నాటు వేశాడని కొండల్ రెడ్డి తెలిపారు. మాకు లావాని పట్టాలు భూములు ఇచ్చి వారు పట్టా భూములు తీసుకున్నారని ఆయన బాగా నువ్వ చెప్తున్నారు. నాటు వేసిన



పొలానికి కొందరు రెడ్డి గడ్డి మందు కొట్టి నాశనం చేశాడని నరేందర్ రెడ్డి చెప్పిన మాటలు అవాస్తవమని, ఏదైనా సమస్య ఉంటే పెద్దల సమక్షంలో మాట్లాడుకుందామని చెప్పిన కూడా, ఆయన రాలేకపోతున్నారు. నరేందర్ రెడ్డి వాళ్ళ అన్న కిష్టారెడ్డి కుమారులు మహేందర్ రెడ్డి , శేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ల కు గ్రామ పెద్దల సంక్షేమలో గాని , లేదా పోలీస్ స్టేషన్లో గాని మాట్లాడుకుందాం అని చెప్పిన కూడా వారు వినడం లేదని కొండల్ రెడ్డి తెలిపారు. నా కూతురు పెళ్లి కోసం చింతల గడ్డ వద్ద ఉన్న భూమిని అమ్ముకుందామంటే నన్ను నాన్న తిప్పలు పెట్టారని, ఇప్పుడు నేను అప్పుల పాయలు అయ్యానని కొండల్ రెడ్డి వాపోయారు. ఇప్పటికైనా గ్రామ పెద్దలు, అధికారులు చెప్పిన విధంగా వినడానికి సిద్ధంగా ఉన్నానని కొండల్ రెడ్డి తెలిపారు. వాస్తవానికి వారు ఎక్కడికి రాకపోయేసరికి వాళ్లు వేసిన వారి పొలానికి గడ్డి మందు కొట్టిన మాట వాస్తవమని కొండల్ రెడ్డి తెలిపారు. చిన్న గ్రామానికి చెందిన ఇద్దరు గ్రామ పెద్దలు మాట్లాడుతూ వాస్తవానికి మేము చిన్న ఉన్నప్పుడు కొండల్ రెడ్డి వాళ్ళ నాన్న ఎల్లారెడ్డి ఈ పొలాన్ని నాటు వేశాడని విలేకరుల సమక్షంలో తెలిపారు.

# ఘనంగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ...

**జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఈర్ల రామకృష్ణ (ఆర్కే), తిరుమలకొండ అన్నపూర్ణ**

**నాగార్జున సాగర్ ప్రతినిధి...**

నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నందికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ (ఆర్కే), నందికొండ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణలు ఎమ్మెల్యేను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో. జైవీర్ రెడ్డిని గజమాలతో సన్మానించి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల నడుమ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి భారీ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ( ఆర్కే), యువజన కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, ఆదాసు విక్రం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద రాజకీయాలను యువత తిప్పి కొట్టాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. బషీరుద్దీన్...**

**యువశక్తి నిర్వహిస్తున్న పాలకుల్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు...**

**యువత సేవా కార్యక్రమంలో ముందుండాల్లి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల రమేష్....**

**యువత సామాజిక పోరాటాలు, చేయాలి కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కోమ్ము శ్రీను...**

**యువత విద్యార్థులు కలిసి ఉద్యమాలు చేయాల్లి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పునుగుల సుధాకర్...**

**డివైఎఫ్ఐ 13వ పాలేరు డివిజన్ మహాసభలో వక్తల పిలుపులు....**






**అక్షర కలం/పాలేరు:**

మతోన్మాద రాజకీయాలు తిప్పికొట్టే విధంగా యువత ఉద్యమాలకు రావాలని, రాజకీయాలు చేయాలని భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు...స్థానిక పిండిప్రోలు గ్రామంలో డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ 13వ మహాసభలు రాసాల నవీన్, మాచర్ల రాజశేఖర్, తోట నరేష్ రెడ్డి, భూక్య వనజ అధ్యక్ష వర్గంగా ఉండగా ఈ మహాసభకు ముఖ్య వక్తగా హాజరైన షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువతను తప్పిదారు పట్టిస్తూ మతోన్మాద రాజకీయాలకు నడిపిస్తుందని, ముస్లింసు క్రిస్టియన్స్ బౌద్ధులు ఇస్సాకులు పైన రెచ్చగొట్టే విధంగా యువతను ప్రేరేపిస్తుందని ఈ మతోన్మాద రాజకీయాన్ని తిప్పికొట్టేందుకు యువత చైతన్యం కావాలని అని పిలుపునిచ్చారు. ఈ భారత దేశంలో అందరూ అన్నదమ్ములని, కలిసిమెలిసి లౌకికత్వంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. యువతకు ఉద్యోగావకాశాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అవి ప్రభుత్వాలు చేయకుండా యువతను తప్పుదారి పట్టించేందుకు అనేక రకాల మార్గాలను ఎంచుకుంటున్నారని ఆయన వివరించారు. అందుకే అలాంటి తప్పుదారిలో నడవకుండా సక్రమమైన మార్గంలో డివైఎఫ్ఐ చూపిన మాటలు నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నాయని, ప్రపంచంలో ఎక్కడా లేని శక్తి భారతదేశంలో ఉందని దాని ఉపయోగించుకోవడం వల్ల ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని, యువశక్తిని సక్రమంగా ఉపయోగించుకుంటే ప్రపంచం నెంబర్ వన్ దేశంగా భారతదేశ ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల రమేష్ మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలు ముందున్న అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పైన యోజన రంగ సమస్యల పైన విద్యార్థులు కలిసి పోరాటం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ సామాజిక పోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ ప్రారంభోత్సవ సూచికగా డివైఎఫ్ఐ జెండాను సీనియర్ నాయకులు పొన్నం మురళి ఆవిష్కరించారు... అనంతరం సంఘం ఆధ్వర్యంలో నిర్మించబోయే పోరాడి గురించి చర్చించడం జరిగింది. పదికిపైన తీర్మానాలు మహాసభ ఆమోదించింది. అనంతరం 28 మందితో నూతన కమిటీని 13 మందితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో డివిజన్ నాయకులు దిండు మంగపతి వంకత్తుల ప్రతాప్, చీర్ల చక్రి, నిమ్మల జగదీష్, కణతాల వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, ఉరడి చంటి, సిద్ధు, అరవింద్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఉమేష్, వరుణ్, పల్లి శ్రీను, తో పాటుగా మరో 150 మంది పాల్గొన్నారు. బింగి రమేష్,పిండి ప్రోలు గ్రామ నాయకులు దొండెటి నిర్మల్రావ్, బాబు, పద్మనాభల సుధాకర్, నాగాటి సురేష్, పప్పుల ప్రసాద్, పప్పులు ఉపేందర్, నెరసుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




గ్రామ రాజకీయాలను శాసించే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ముఖ్యమైనవని,ఇవి నాయకులకు ఆక్సిజన్ వంటివని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా,ఏ రూపంలో వచ్చినా కూడా బీఆర్ఎస్ సిద్ధమేనని, విజయఢంకా మోగించడం తథ్యమన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఖమ్మంలో బుధవారం సప్తపది ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా



ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,22 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి రాష్ట్రం 10 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చాక,మన నాయకులు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక గొప్పగా చక్కదిద్దుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు అలవికాని 432 హామీలిచ్చి,వాటిని అమలు చేయకుండా,ప్రతిపక్ష నాయకులు,పాత్రికేయులపై అక్రమంగా కేసులు పెడుతూ "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతున్నారని ఎంపీ రవిచంద్ర తూర్పారబట్టారు .ప్రజలు ఛీత్కరించుకుంటుం డడంతో దిక్కుతోచని పాలకులు తమలో తాము గొడవలు పెట్టుకుంటూ మరింత పల్చనవుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అధికార పక్షం నాయకుల ప్రోద్బలంతో కేసులు బనాయిస్తున్నా భయపడవద్దని,ఖమ్మం జిల్లా పోరాటాల ఖిల్లా అని,మన నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై కూడా కేసులు పెట్టడం జరిగిందన్నారు.సీనియర్ జర్నలిస్టు సాంబశివరావుపై కేసు పెడితే పాత్రికేయులందరూ ఐకమత్యాన్ని చాటి చెప్పి ఆయనకు బాసటగా నిలిచారని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.అదే సంఘటిత శక్తిని మనమందరం కూడా ప్రదర్శిస్తూ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల అధికార పార్టీ నుంచి రాష్ట్రమంతటా కూడా బీఆర్ఎస్ లోకి బాగా వలసలు పెరిగిపోయాయని,ఒక నెల రోజులు మనమందరం కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు.పంచాయతీ ఎన్నికలలో పట్టణాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు,ఆ తర్వాత జరిగే మునిసిపల్ ఎన్నికలలో గ్రామాల నాయకులు పరస్పర సహకారం,సమన్వయంతో పని చేయడం ద్వారా ఘన విజయాలు నమోదు చేద్దామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తద్వారా ఖమ్మం జిల్లా రాజకీయ చిత్రపటాన్ని మార్చేయడంతో పాటు రాష్ట్రంలో పెనుమార్పునకు బాటవేద్దామని,2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి,బానోతు చంద్రావతి,జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్,పార్టీ నాయకులు ఉప్పల వెంకటరమణ, బమ్మెర రాంమూర్తి, పగడాల నాగరాజు,తిరుమలరావు,బెల్లం వేణుగోపాల్,బానోతు మంజుల,కట్టా అజయ్ కుమార్, గిరిబాబు,కట్టా కృష్ణార్జునరావు తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# ధన్వాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఎస్. భారతి.

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 08.**



నారాయణపేట జిల్లాలోని దన్వాడ మండలం ఎన్నికల రిటరింగ్ అధికారిగా ఎస్ భారతి బాధితులు తీసుకున్నారు. బుధవారం స్థానిక ఎన్నికలపై ధన్వాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో త బుధవారం స్థానిక ఎన్నికలపై ధన్వాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో దన్వాడ గ్రామంలోని అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి భారతి మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నిబంధనలను ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగే విధంగా సహకరించాలన్నారు. 9వ తేదీ నుండి నామినేషన్ల పత్రాలు ఇవ్వడం జరుగుతుందని ఆమె వివరించారు. ఎంపీటీసీలకు 1250 రూపాయలు, జడ్పిటిసి లకు 5000 రూపాయలు చెల్లించాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి క్యాస్ట్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు జయప్రకాష్, గ్రామపంచాయతీ కార్యదర్శి, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికల విధులను నిర్వహించాలి...

జిల్లా సహకార, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్






**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా సహకార అధికారి గంగాధర్ అన్నారు.జిల్లా సహకార, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్ బుధవారం డి.పి.ఆర్.సి. భవనంలో జోనల్ అధికారులు, అకౌంటింగ్ బృందాలు, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టీ., వీ.ఎస్.టి , వీ.వీ.ఎస్. బృందాలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సహకార , ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన మేర ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు బంగారం, ఇతర ముఖ్యమైన ఆభరణాలు, ఉచితాల పంపిణీని అరికట్టేందుకు ఈ బృందాలు కట్టుదిట్టంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు.ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీనీ గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల వ్యయ వివరాల నమోదు ఒక అంశమైతే, ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ ముగిసే వరకు మరో ఎత్తుగా ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు.శిక్షణ లో జిల్లా ఆడిట్ అధికారి భూక్యా హుస్సేన్ నాయక్, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్ ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, నిఘా బృందాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 108 ఉద్యోగులకు ఉచిత సేవలపై అవగాహన సదస్సు

– ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్ .



**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,08 :**

నారాయణపేట జిల్లాలోని డి ఎం హెచ్ ఓ ఆఫీసులొ లో వివిధ మండలాల కేంద్రాల్లో 108 మరియు 102 అమ్మఒడి అంబులెన్స్ లో పనిచేసే పైలెట్లకు మరియు ఎమర్జెన్సీ టెక్నీషియన్ల మరియు జిల్లా ప్రజలకు అందుతున్న సేవలు గురించి, అత్యవసర సమయంలో ప్రజలు అంబులెన్స్ కు కాల్ చేయంగానే తక్షణమే సంఘటన స్థలాలకు బయలుదేరాలని, మరియు అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాద బాధితులకు,గర్భిణీ స్త్రీలకు,పాముకాటు బాధితులకు, మరి ఏ ఇతర వైద్య సహాయం కావాలన్నా వారికి ప్రథమ చికిత్స చేస్తూ దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు, జిల్లా ప్రజలు ఉచిత 108 వాహనాలను వైద్య అత్యవసర సహాయం అవసరం ఉన్న 102 మరియు108 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఉచిత వాహనాలు వాడుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర గారు మరియు 108 సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**







ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ మధిర నియోజకవర్గంలో అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి బుధవారం పర్యటించారు. మధిర మండలం పరిధిలోని 175 మంది స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ వేదిక నందు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ట్రైనింగ్ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి అధికారి కొత్తగా ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు భావించి జాగ్రత్తగా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎక్కడా నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఈవిఎం యంత్రాలతో జరిగితే, స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ ద్వారా జరుగనున్నాయి అని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణలో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి సంపూర్ణ అవగాహన తో బయటకు పోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై సంపూర్ణ పట్టు ఉండాలన్నారు.రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి తీసుకున్న దగ్గర నుంచి మళ్లీ అప్పగించే వరకు పూర్తి బాధ్యత పోలింగ్ సిబ్బందిపై ఉంటుందని అన్నారు. రిజర్వ్ ఉన్న అధికారులు కూడా రిపోర్ట్ చేయాలని అన్నారు. శిక్షణకు రాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో మనం చేసే ప్రతి పని నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా "కపాస్ కిసాన్ యాప్" పై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ అక్టోబర్ 8 అక్షరకలం ప్రతినిధి :**





పత్తి కొనుగోలుకై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా ఏర్పాటు చేసిన "కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించే నిమిత్తం బుధవారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులకు ఉద్దేశించి ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గత సంవత్సరం రైతులు పత్తి ని అమ్మేందుకు ఆన్ లైన్ లో తప్పు బుకింగ్ చేసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ సంవత్సరం అలాంటి సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు.వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు "కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ లో రైతులకు సమస్యలు వస్తే సరైన విధంగా సూచించాలని, ఒకవేళ వారికి కూడా అవగాహన లేనట్లైతే తక్షణమే తోటి ఉద్యోగులు, లేదా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరైన విధంగా స్లాట్ బుకింగ్ చేసుకునేలా చూడాలన్నారు. "కపాస్ కిసాన్ యాప్" ప్రకారం పత్తి రైతులు అందరు స్లాట్ బుక్ చేసుకోవాలని, అయితే కౌలు రైతులు మాత్రం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. రైతులందరూ ఒకేసారి జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకు రాకుండా నిర్ణీత షెడ్యూల్ ను రూపొందించాలని, ఇందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద హ్యాండ్ హోల్డింగ్ పర్సన్ ను ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పత్తి సేకరణకు, ఆన్లైన్ పత్తి సేకరణకు తేడాలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. అన్ని విషయాలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసినట్లయితే రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా పత్తి అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందన్నారు .రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్,మద్దతు ధర,పత్తి నాణ్యత ప్రమాణాలు,తదితర వివరాలు తెలియజేసారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పత్తి కొనుగోలుకై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన "కపాస్ కిసాన్ యాప్" గురించి వివరించారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన పత్తిని తీసుకురావాలని, జిల్లా వ్యవసాయ అధికారులు ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 71 శాతం పత్తి పంట బుకింగ్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. కాగా గత సంవత్సరం 2024– 25 లో 535766 ఎకరాలలో పత్తి జిల్లాలో పండించగా, 346359 మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చింది. ఇందులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1,81,456 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ద్వారా 12742 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేయడం జరిగింది. గత సంవత్సరం ప్రభుత్వం పత్తికి 7521/–రూపాయలు మద్దతు ధరను ప్రకటించింది.కాగా 2025 –26 సంవత్సరానికి గాను జిల్లాలో 5,68,778 ఎకరాలలో పత్తి పంట సాగు కాగా 572,395 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్ కు రానుందని అంచన వేయడం జరిగింది. ప్రభుత్వం ఈ సంవత్సరం పత్తికి క్వింటాలుకు 8100 /– రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంవత్సరం పత్తిని కొనుగోలు చేసేందుకు నల్గొండ జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గుర్తించింది. 8 నుండి 12 శాతం తేమ మించకుండా రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలి. ముందుగా వ్యవసాయ శాఖ పత్తి పంటలను నమోదు చేస్తుంది. అనంతరం "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. పత్తిని అమ్మిన మొత్తాన్ని పొందేందుకు రైతులు బ్యాంకు ,ఆధార్ కార్డుల జిరాక్స్ పత్రాలను, వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది . మార్కెటింగ్ శాఖ వరంగల్ రీజియన్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, డీఏవో శ్రవణ్ కుమార్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల వ్యవసాయ , మార్కెటింగ్ శాఖ అధికారులు , సిబ్బంది, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# భార్యను హత్య చేసిన భర్త, రిమాండ్ కి తరలింపు: డీఎస్పీ నల్లపు లింగయ్య

**అక్షర కలం/ ప్రతినిధి:**

మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భర్త తన భార్యను కత్తితో పొడిచి, గొంతు కోసి హత్య చేసినందున నిందితుని బుధవారం రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య పత్రిక సమావేశంలో నిందితుని వివరాలు వెల్లడించారు.

## కేసు వివరాలు:

మక్తల్ మండలంలోని సత్యవార్ గ్రామంలో ఈనెల 03వ తేదీన ఫిర్యాదురాలు శ్రీమతి సబ్బు తిప్పమ్మ అనే మహిళ తన కూతురూ వినోద %ఃశ% కృష్ణారెడ్డి, 28 సం.లు ను తన అల్లుడైన కృష్ణారెడ్డి హత్య చేసిందు అని ఫిర్యాదును పోలీస్ స్టేషన్లో ఇవ్వడం జరిగింది.




ఇట్టి ఫిర్యాదుపై మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి కేసు నమోదు చేయగా, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారి ఉత్తర్వుల మేరకు, డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సీఐ రామ్ లాల్ కేసు దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. నిందితుడు కృష్ణారెడ్డి %ం/శ% పెద్దారెడ్డి, వయసు 32 సంవత్సరాలు, వృత్తి ప్రైవేటు ఉద్యోగి, సైనిక్ పూరి, మేడ్చల్, మల్కాజ్ గిరి, హైదరాబాద్. 10 సంవత్సరాల క్రితం మృతురాలతో వివాహం జరపగా వారికి ఒక కొడుకు లక్షిత్ రెడ్డి, వయస్సు 8సం.లు సంతానం కలదు. వారు పెళ్లయిన ఆరు నెలల వరకు బాగానే ఉన్నారు కానీ తర్వాత కృష్ణారెడ్డికి ఉద్యోగం లేక మద్యానికి బానిసై తరచు భార్యను శారీరకంగా మానసికంగా హింసించేవాడు. ఇట్టి విషయాలను వినోద వారి తల్లిదండ్రులకు తెలుపగా అతనికి బాగుండాలని పలుమార్లు చెప్పి చూశారు, అయినా అతడు వారి మాటలు వినకుండా మద్యం తాగుతూ భార్యను వేధించేవాడు అతని వేదింపులను చూడలేక పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టిన కూడా అతనీ తీరు మారలేదు. అంతేకాకుండా తన భార్యపై అనుమానం పెంచుకొని చిత్రహింసలకు గురి చేసేవాడు. ఇది గమనించిన మృతురాలి తల్లిదండ్రులు ఆమెను ఆమె కొడుకును పుట్టిల్లు అయినా సత్యవార్ గ్రామానికి తీసుకువచ్చారు. గ్రామంలో ఉంటూ కూలి పని చేసుకుని జీవనం సాగించేవారు. ఇదిలా ఉండగా కృష్ణారెడ్డి 10, 15 రోజులకు ఒకసారి నెలలో రెండు మూడు సార్లు భార్య, కొడుకు వద్దకు వచ్చి వెళ్లేవాడు అప్పుడప్పుడు ఫోన్లో మాట్లాడేవాడు కానీ కొన్నిసార్లు ఫోన్ బిజీ రావడంతో అనుమానం పెంచుకొని ఆమె వద్దకు వెళ్లినప్పుడల్లా గొడవపడి ఆమెను కొట్టేవాడు. అలా ఆమెపై అనుమానం పెరిగి విసుగు చెంది ఆమెను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని, రెండు మూడు సార్లు హత్య చేయడానికి పన్నాగం పని విఫలమయ్యాడు, ఎలాగైనా ఆమెను చంపాలని పథకం ప్రకారం కత్తిని హైదరాబాద్ డి–మార్ట్ లో కొన్ని తనతో పాటు స్కూటీలో పెట్టుకుని దసరా పండుగకు 27.09.2025 నాడు సత్యవార్ గ్రామానికి వచ్చాడు. ఆమెను చంపే నాలుగు రోజుల క్రితం కూడా ఆమెను పసుపుల దత్తాత్రేయ స్వామి గుడికి స్కూటీపై వెళ్తూ ఆమెను మరియు కొడుకును బండిపై ఉంచి అతను కిందకు దూకగా వారిద్దరు కింద పడి తీవ్ర గాయాలు అయినాయి. తేది:03.10.2025 నాడు పథకం ప్రకారం దసరా పండుగ సందర్భంగా అందరూ కుటుంబ సభ్యులతో కలిసి పొలం వద్ద భోజనాలకు వెళ్దామని చెప్పి అక్కడ భోజనం చేశాక అందరూ వారి బండ్లపై తిరిగి వెళుతుండగా కృష్ణారెడ్డి తన స్కూటీ లో గాలి తక్కువగా ఉంది అని వారి నమ్మించి తన కొడుకుని అత్తవారి వెంట పంపాడు. అందరూ వెళ్లిపోయాక మార్గమధ్యలో సత్యవార్ గ్రామ శివారులో తన బండి ఆపి వినోదతో ఫోన్లో ఎవరితో మాట్లాడుతున్నావని గొడవపడి తనతో తెచ్చుకున్న కత్తిని తీసి ఆమెపై దాడి చేశాడు. అలా కత్తితో ఆమె కడుపులో మూడుసార్లు పొడవుగా ఆమె చేతులు అడ్డుగా పెడితే ఆమె చేతులపై కూడా కత్తితో పొడిచాడు, ఆమె కింద పడగా ఆమె గొంతు కోసి రక్తపు మడుగులో పడి ఉండడం చూసి వెంటనే అక్కడనుండి స్కూటీలో కత్తి దాచి పెట్టి అక్కడి నుండి పరారైనాడు. దర్యాప్తులో భాగంగా నిందితుడు కర్నూలు వెళుతున్నాడని నమ్మదగిన సమాచారంతో భూత్పూర్ ఎక్స్ రోడ్డు మహబూబ్ నగర్ లో నిందితుడిని స్కూటీతోపాటు పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా ఈ నేరం చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు, అతని నుండి హత్య చేయడానికి ఉపయోగించిన కత్తిని, స్కూటీని స్వాధీనం చేసుకుని నిందితుని రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి గారు తెలిపారు. ఇంకా అతనిపై గతంలో కూడా రాయదుర్గం పోలీస్ స్టేషన్లో, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో మరియు కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో నిందితునిపై పలు కేసులు నమోదు అయ్యాయి, అతని నేర ప్రవృత్తికి అలవాటు పడి మరియు భార్యపై అనుమానంతో ఈ హత్య చేయడం జరిగిందని డి.ఎస్.పి గారు తెలిపారు. కేసు దర్యాప్తు చేదించడంలో బాగా పనిచేసిన మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, మాగనూరు ఎస్సై అశోక్ బాబు, క్రైమ్ స్టాఫ్ అశోక్, నరేష్, శ్రీకాంత్, శశిధర్ గౌడ్, హెచ్ జి, శ్రీహరి గౌడ్ లను డీఎస్పీ గారు అభినందించి త్వరలో ఎస్పీ గారి చేతుల మీదుగా రివార్డు ఇవ్వడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు.



## సీఎం ఇతర మంత్రులు స్పందించాలి

### రేవా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వినతి




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: 30 , 40 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగం చేసి అన్ని వర్గాల ప్రజలకు తమ వంతు సహకారం అందించిన తమకు ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆ సంఘం డిమాండ్ చేసింది. 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(రేవా) ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడారు. రిటైర్డ్ అయి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి బకాయిలు చెల్లించకపోవడం వల్ల తమ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పిల్లల పెళ్లిళ్లు, ఇంటి నిర్మాణం, విద్య, ఈఎంఐ, ఆసుపత్రి ఖర్చులు తదితర సమస్యలతో తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక వారి వేదింపులు తట్టుకోలేక మనోవేదన గురవుతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమవి గొంతెమ్మ కోరికలు కావని ఆర్థిక సమస్యలు జీవన్మరణ సమస్యగా మారాయన్నారు. జిపిఎఫ్, ఈ ఎల్ తదితర ఆరు రకాలుగా బకాయిలు ఉన్నాయని అందులో రెండు రకాల మాత్రమే ప్రభుత్వం ఇస్తుందని మిగిలిన నాలుగు రకాలు తమ వేతనంలో నుంచి కట్ చేసుకుని ఉద్యోగ విరమణ పొందిన తర్వాత అందజేస్తారని తెలియజేశారు. తమ వద్ద కట్ చేసిన సొమ్మును కూడా ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్లో పెట్టడం దారుణమన్నారు. అనారోగ్యం మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13000 మంది ప్రభుత్వ ఉద్యోగం విరమణ చేసిన వారున్నారు. పెన్షన్ బకాయిలను నెలకు 1000 కోట్ల చొప్పున విడుదల చేయాలని వారు వేడుకుంటున్నారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదని రోజు రోజుకు క్షీణిస్తున్న ఆరోగ్య పరిస్థితిలపై తమ ఆవేదనను వ్యక్తం చేసామని వారు తెలిపారు. ప్రెస్ క్లబ్ సమావేశంలో 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(రేవా) అధ్యక్షుడు సింగారపు జయరాం, ప్రధాన కార్యదర్శి మువ్వల భారతి, రామారావు, లక్ష్మయ్య, నాగేందర్, రామకోటేశ్వరరావు, గోవిందరావు, కృష్ణారావు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్:

## టౌన్ ఏసీపీ రమణమూర్తి



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని లేకుంటే చర్యలు తప్పవని టౌన్ ఏసీపీ రమణమూర్తి రౌడీషీటర్లను హెచ్చరించారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు, చెడు ప్రవర్తన కల్గిన వారిని ఖానాపురం హవెలి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు.నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా.. వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను ప్రభవితం చేస్తుందని గ్రహించాలని అన్నారు.నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని చెప్పారు ఆసాంఘిక కార్యక్రమాలు, గొడవలు, దౌర్జన్యాలకు, వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. పద్ధతి మార్చుకోకపోతే పీడీ యాక్ట్ నమోదుచేస్తామన్నారు. గతంలో ఆసాంఘిక కార్యక్రమాలు, గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఇద్దరిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలు పంపించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

## అశోక్ లేలాండ్ వ్యాన్ వెనుక నుండి ఢీకొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలు.....

**కొల్చారం, అక్టోబర్ 08 (అక్షర కలం):-**

ముందు వెళ్తున్న వాహనాన్ని ముందు వెళ్తున్న ఆటోను వెనుక నుండి వస్తున్న అశోక్ లేలాండ్ వ్యాన్ వేగంగా వచ్చే ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలైన సంఘటన బుధవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులోని హనుమాన్ బండల్ మూలమలుపు వద్ద జరిగింది. మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సెంట్రింగ్ మేస్త్రీలు ఫకీర్ రాజు, నింగోల లచ్చయ్య, టేక్మాల్ రాజు, చింతల బాలయ్య లు మండలంలోని రాంపూర్ గ్రామంలో సెంట్రింగ్ పనులు పూర్తిచేసుకుని తిరిగి స్వగ్రామానికి ఆటోలో వస్తుండగా హనుమాన్ బండల్ మూలమలుపు వద్ద వెనుక నుండి వస్తున్న అశోక్ లేలాండ్ వ్యాన్ ఢీకొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సాయంతో చికిత్స నిమిత్తం వీరిని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# రైతులకి ఇబ్బంది కలగకుండా చివరిగింజ వరకు ధాన్యం సేకరించాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో మౌళిక వసతులు కల్పించాలి

### అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ ధాన్యం కొనుగోలు విజయవంతం చేయాలి

### నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

### -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






**సూర్యాపేట అక్టోబర్ 8 అక్షర కలం ప్రతినిధి:**

ఖరీఫ్ ( వానాకాలం) 2025-26 సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలుపై బుధవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశం మందిరంలో ఐకెపి, పిఎసిఎస్, ఎఫ్ పి ఓ, మెప్మా శాఖలకు చెందిన కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఐకేపీ ద్వారా 158,పి ఏ సి ఎస్ ద్వారా 122,ఎఫ్ పి ఓ ద్వారా 15,మెప్మా ద్వారా 13 మొత్తం 308 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కొనుగోలు కేంద్రాలను వారం రోజుల్లో ప్రారంభించాలని ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలు లోతట్టు ప్రాంతంలో ఉండకుండా ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలని ప్రతి కేంద్రంలో వేయింగ్ మిషన్,విద్యుత్,త్రాగునీరు, ప్లెక్సీపై నిర్వాహకుల పేరు ఫోన్ నెంబర్, టార్పాలిన్ పట్టాలు, పాడి క్లీనర్లు, డ్రైయర్లు, ట్యాబ్ లాంటి మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు.దాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినప్పటి నుండి మిల్లులో దిగుమతి అయ్యేవరకు నిర్వాహకులదే బాధ్యత కాబట్టి నిర్వాహకులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఎక్కడైనా ఎక్కువ టార్పాలిన్ పట్టాలు అవసరం ఉంటే ముందస్తుగా సర్దుబాటు చేసుకోవాలని అన్నారు. జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసినప్పుడు ఏమైనా సమస్యలు గుర్తిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది కాబట్టి గతంలో జరిగిన తప్పులు దొర్లకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు గడ్డి,తాలు, దుమ్ము లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు మండలాల వారీగా షెడ్యూల్ తయారుచేసి ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి పంపిణీ చేయాలని సివిల్ సప్లై డిఎం ను ఆదేశించారు.ధాన్యం కాంటా వేసిన తర్వాత వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించే విధంగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఐ కే పి, పి ఏ సి ఎస్ , మార్కెటింగ్, మెప్మా శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేసి విజయవంతం చేయాలని,కలెక్టరేట్ లో కంట్రోల్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసి రైతుల నుండి ఫిర్యాదు అందగానే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ కే సీతారామరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మిల్లర్ల ధర కంటే ఎక్కువ మద్దత్తు ధర కల్పిస్తుందని గ్రేడ్ ఎ ధాన్యం రకానికి రూపాయలు 2389, కామన్ రకానికి చెందిన ధాన్యానికి రూపాయలు 2369 మద్దతు ధర ఇస్తుందని అలాగే సన్న రకం వడ్లకు మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ కల్పిస్తుంది కాబట్టి రైతులు నష్టపోకుండా అన్ని ఏర్పాట్లను కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయాలని ఆకస్మిక వర్షాలు కురుస్తున్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఏపీఎంలు,పి ఎస్ సి ఎస్ సి ఓ లు కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు ఎన్ని అవసరం ఉంటే అన్ని సరఫరా చేసేలా చూసుకోవాలని, వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాలు అన్ని ప్రారంభించేలాగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశానికి డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము, డి సి ఓ పద్మ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, రవాణా అధికారి జయప్రకాశ్ రెడ్డి, ఐకెపి,పి ఎ సి ఎస్ అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, అక్టోబర్ 08అక్షర కలం ప్రతినిధి:**





బుధవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం రైతులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో లాగే ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు .తిప్పర్తి ధాన్యం కొనుగోలు కేంద్రానికి గత సంవత్సరం 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్న చరిత్ర ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలని, దాన్యంలో తేమ ఎక్కువగా లేకుండా , 17% మీంచకుండా తీసుకురావాలని, చెత్త,చెదారం, తాలు వంటి వాటితో తీసుకురావద్దని, ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని, ధాన్యం అమ్మిన రైతులకు 72 గంటల్లో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 2 డ్రయ్యర్లను ఏర్పాటు చేయగా, ఒకటి తిప్పర్తిలో మరొకటి మిర్యాలగూడలో ఏర్పాటు చేయడం జరిగిందని ,రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించి మద్దతు ధర పొందేలా చూడాలని అన్నారు. డ్రయ్యర్స్ పై రైతులకు అవగాహన కల్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ గడచిన వారం రోజుల నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని బుధ,గురు వారం రెండు రోజుల్లో జిల్లాలో 100 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, ధాన్యం తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్నిటిని ముందుగానే పంపించడం జరిగిందని, ప్రభుత్వం గ్రేడ్ -ఏ ధాన్యానికి 2389 /- రూపాయలు, కామన్ వెరైటీకి 2369 /- రూపాయల మద్దతు ధరను ప్రకటించిందని, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వనుందని, ఈ సదుపాయాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. మద్దతు ధర పొందేందుకు రైతులు ప్రభుత్వం ప్రకటించిన 17 పారామీటర్లను పాటించాలని, తేమ 17% మించకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేదీలవారీగా ఒక షెడ్యూల్ ను రూపొందించి రిజిస్టర్లు నిర్వహించాలని, రైతులందరూ సహకరిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయవచ్చని ఆయన తెలిపారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను తెలియజేశారు. కాగా గత సంవత్సరం ఖరీఫ్ లో జిల్లాలో మొత్తం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఈ సంవత్సరం అంతే మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గత ఖరీఫ్లో 2.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయగా, మిల్లర్లు సైతం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అయితే ఈ సంవత్సరం పూర్తిగా 6 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి ఉన్నారు.



# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

నల్గొండ,అక్టోబర్ 08(అక్షర కలం) ప్రతినిధి :



నల్లగొండ పట్టణంలో మంగళవారం కళాశాలకు బయలుదేరిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న మైనర్ బాలికను అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులు గడ్డం కృష్ణ ,మధు లను సత్వరం విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ డిమాండ్ చేశారు. బాధితురాలి తల్లిదండ్రులకు నష్టపరిహారం ఇవ్వాలని ,ఇంటర్, డిగ్రీ కళాశాలలో కౌన్సిలింగ్ సెషన్స్ ఏర్పాటు చేసి బాలికలు ప్రేమ పేరుతో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని ,మోసగాళ్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని షీ టీమ్స్,మహిళా సేఫ్టీ నంబర్లను ఉపయోగించుకోవాలని చెప్పాలని ,రోజురోజుకు పెరుగుతున్న మహిళల, పిల్లలపై అత్యాచారాలు, లైంగిక నేరాల పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ,హింస నిరోధక చట్టాలకు విస్తృత ప్రచారం కల్పించాలి.

# సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత

## జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్



సూర్యాపేట, అక్టోబర్ 8 (అక్షర కలం) ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంభందిత పోలీసులు ప్రజలకు అవగన కార్యక్రమాలు నిర్వహించారు.సమాచార హక్కు చట్టం కింద ప్రజలు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత పౌర సమాచార అధికారులు ,పబ్లిక్ అథారిటీలపై ఉందని అన్నారు. తప్పు సమాచారం ఇవ్వద్దని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అధికారం యంత్రాంగాలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతుందని తెలిపారు.

# తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి

## ఐసిడిఎస్ గుర్రంపోడు సూపర్వైజర్ సువర్ణ



అక్షర కలం/ ప్రతినిధి :

బుధవారం కొప్పోలు హైస్కూల్లో పోషన్ మాసం సందర్భంగా కిశోర బాలికలకు, తల్లులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాపాలని, ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ఆకుకూరలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# పరుచూరి రాధమ్మకు సిపిఐ నేతల నివాళి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం అర్బన్ : సిపిఐ నాయకురాలు పరుచూరి రాధమ్మకు సిపిఐ నేతలు ఘనంగా నివాళు లర్పించారు. బుధవారం ఖమ్మంలో జరిగిన రాధమ్మ సంస్మరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరుచూరి రాధమ్మ కుటుంబం కమ్యూనిస్టు పార్టీలో అనేక త్యాగాలను చేసిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తెలిపారు. జంట హత్యలు జరిగిన అదరక, బెదరక తుదిశ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలో -పనిచేసిన ధీరోదాత్త కుటుంబమన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, సిపిఐ నాయకులు పుచ్చకాయల సుధాకర్, శాఖమూరి శ్రీనివాసరావు, తాటి నిర్మల, వెంకటాయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ రావెళ్ల మాధవి, నాయకులు రావెళ్ల వాసు, కృష్ణమోహన్, షర్మిల, నంబూరి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



# స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్






అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ ఫీలింగ్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్ పి సి యల్ పెట్రోల్ బంకును బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడమే కాకుండా దీనిపై వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించే పోలీస్ పెట్రోల్ బంక్ కు మంచి గుర్తింపు వస్తుందని ఆకాంక్షించారు.



వినియోగదారులు తప్పకుండా పోలీస్ పెట్రోల్ బంక్ ను సందర్శించి పోలీస్ సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా హెచ్, పే యాప్ ద్వారా నగదు చెల్లింపులు జరిపితే డిస్కౌంట్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, నఫ్సాద్ .టి.ఎన్. (వరంగల్ (టి ఓ. హెచ్ పి సిఎల్) చీఫ్ రీజినల్ మేనేజర్) సమ్మయ్య. (సేల్స్ ఆఫీసర్) సంకేత్ (ఇంజనీరింగ్ ఆఫీసర్)బి. రాహుల్(ఇంజనీరింగ్ ఆఫీసర్) సిఐ సాగర్,, అర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, నాగుల్ మీరా, కొణిజర్ల ఎస్సై సూరజ్ పాల్గొన్నారు.

# సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన ఎస్పి నరసింహ ఐపిఎస్

- రౌడీ షీటర్స్ పై పటిష్ట నిఘా.
- దౌర్జన్యాలకు పాల్పడితే పి.డి యాక్ట్ నమోదు చేస్తాం.
- నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యంతో పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తుంది.
- ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించడానికి బ్లుకోట్స్, పెట్రోకార్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారు.

.. సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు.

సూర్యాపేట, అక్టోబర్ 8 అక్షర కలం ప్రతినిధి:



పోలీసు స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పి శ్రీ కె. నరసింహా ఐపీఎస్ గారు ఈ రోజు సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ను తనికి చేసి స్టేషన్ పరిసరాలను పరిశీలించినారు.. డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సి ఐ వెంకటయ్య, %వా×% శివతేజ, మహేందర్ నాథ్ ఏఎస్ఐలు, సిబ్బంది ఎస్పిగారికి గౌరవ వందనంతో స్వాగతం తెలిపినారు. పోలీసు సిబ్బంది కవాతు, పోలీసు పరికరాలు తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకుని విధుల నిర్వహణపై సూచనలు అందించారు. పోలీసు స్టేషన్ అవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రజలకు అందించే పోలీసు సేవలు, నేరాల నమోదు, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల తీరు, కేసుల దర్యాప్తు, ప్రకృతి వైపరిత్యాలు సమయంలో పోలీసు పని, కేసుల పురోగతి, సీసీ కెమెరాల ఏర్పాటు, మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, “ప్రజల భద్రత, శాంతి భద్రతల రక్షణలో పటిష్టంగా పని చేస్తున్నాం, రౌడీ షీటర్ల పై పటిష్టంగా ఉంచాం ప్రతిరోజు వారి కదలికలను తెలుసుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాము, ఇతరులపై భౌతిక దాడులకు దౌర్జన్యాలకు పాల్పడితే అలాంటి వారిపై రౌడీ షీట్స్ నమోదు చేసి పిడి యాక్ట్ పెట్టీ జైలుకు పంపడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. విధులు పట్ల ప్రతి పోలీస్ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో పని చేస్తున్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించి, న్యాయం అందించడంలో పారదర్శకంగా పని చేయాలని అన్నారు. పోలీస్ సిబ్బందికి ప్రేరణ కలిగిస్తూ, నైతిక విలువలతో కూడిన సేవను ప్రజలకు అందించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించడానికి బ్లూ కోట్, పెట్రో కార్, డయల్ 100 సిబ్బంది సామర్థ్యంతో పనిచేస్తున్నారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత విధిస్తూ షీ టీం బృందాలు జిల్లా కేంద్రంలో నిత్యం నిఘాలో ఉన్నాయి ఆకతాయి పనులకు పాల్పడుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం కౌన్సిలింగ్ చేయడం చేస్తున్నాము, రోడ్డు భద్రత చర్యల అదృష్ట నూతన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాము అలాగే జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీ ప్రజల అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ ను పునరుద్ధరిస్తున్నాము. జిల్లా కేంద్రంలో ఎక్కువగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి నేను సైతం కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ వెంకటయ్య, ఎస్ఐ శివ తేజ, మహేంద్ర నాథ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఆర్ ఎస్ ఐ అశోక్, ఏఎస్ఐ అంజన్ రెడ్డి, సీసీ సందీప్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాయమాటలతో మైనర్ బాలికను లోపర్చుకొని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులు పోలీసులు చెరలో!

అక్షర కలం /ప్రతినిధి :

నిన్న నల్లగొండ 2 టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని షంషు నగర్ ప్రాంతంలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం, హత్య కేసులో నిందితులిద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు ప్రధాన నిందితుడు గడ్డం కృష్ణ (21), జి.కె. అన్నారం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్... ఇతను గత మూడు నెలలుగా మైనర్ బాలికతో ఇన్స్టాగ్రామ్లో పరిచయం పెంచుకొని, ప్రేమ పేరుతో మాయమా టలతో దగ్గరయ్యాడు... బచ్చులకూరి మధు (19) సహాయంతో బాలికను షంషు నగర్లోని గదికి తీసుకెళ్లాడు...అక్కడ గదిలో 1 అత్యాచారం చేయగా, బాలిక తీవ్ర రక్తస్రావంతో మరణించింది...భయపడ్డ నిందితుడు గడ్డం కృష్ణ రూమ్కు తాళం వేసి పారిపోయాడు... తరువాత పోలీసుల దర్యాప్తుతో గడ్డం కృష్ణ, బచ్చుల కూరి మధు ఇద్దరూ పట్టుబడ్డారు... నిందితుల వద్ద నుండి ఒక ఆటో, పల్సర్ బైక్,రెండు సెల్ఫోన్లు నిందితులనుంచి స్వాధీనం చేసుకున్నారు.. ఈ కేసును డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో సీఐ ఎస్. రాఘవరావు (2 టౌన్), సీఐ ఏ. రాజశేఖర్ రెడ్డి (1 టౌన్), ఎస్ఐ వై. సైదులు బృందం వేగవంతంగా విచారణ జరిపి నిందితులను రిమాండ్కు తరలించారు... జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, దర్యాప్తు బృందాన్ని అభినందించారు. పోలీసుల హెచ్చరిక మహిళలపై అత్యాచారాలు చేస్తే పాతాళంలో దాక్కున్నా వెతికి తీసుకువస్తాం... అత్యాచార నిందితులపై ఎలాంటి ఉపేక్ష ఉండదు... సోషల్ మీడియా వాడకంలో యువతులు అప్రమత్తంగా ఉండాలని సూచన...




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955